స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 89 | సోమవారం, 17 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 89 | MONDAY, AUGUST 17, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## ఎలక్ట్రిక్ ఆటోలకు ఊతం

- బీసీ కుల గణనపై కేంద్రంపై మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజం
- రూ.200 కోట్లతో తెలంగాణ ఆటో రిక్షా ఎలక్ట్రిక్ మార్పిడి పథకం
- 18,766ఆటోలకు ప్రయోజనం
- ఒక్కో లబ్ధిదారుడికి రూ.1.50 లక్షల వరకు ఆర్థిక సహాయం

2లో..

### కేసీఆర్‌ది ఫ్యామిలీ జస్టిస్..

# కాంగ్రెస్‌ది సోషల్ జస్టిస్

## ఎవరేం చేశామో శాసనసభలో తేల్చుకుందాం రండి

- బావ బామ్మర్దులే కాదు.. కేసీఆర్‌నూ తీసుకురావాలి
- 8.11లక్షల కోట్ల అప్పులను వారసత్వంగా ఇచ్చారు
- వాటికి ఏటా 75 వేల కోట్లు వడ్డీలుగా చెల్లిస్తున్నాం
- రైతుల కోసం రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేశాం
- యువతకు రెండున్నరేళ్లలో 70 వేల ఉద్యోగాలిచ్చాం
- సొంత చెల్లిని ఇంట్లో నుంచి వెళ్లగొట్టిన కేటీఆర్ తెలంగాణ ఆడబిడ్డలకు ఏం న్యాయం చేస్తాడు?
- పరకాల, ములుగు సభల్లో సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజం
- సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద ప్రత్యేక పూజలు.. నిలువెత్తు బంగారం సమర్పణ
- ములుగు కలెక్టరేట్ ప్రారంభం.. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు




వరంగల్/ములుగు, (వార్త వేదిక సూర్య):

మాజీ సీఎం కేసీఆర్ తన పదేళ్ల పాలనలో ఫ్యామిలీ జస్టిస్ చేస్తే.. తాను సోషల్ జస్టిస్ చేస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ''ఆనాడు కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే తన కొడుకు కేటీఆర్‌ను, అల్లుడు హరీశ్‌ను మంత్రులను చేసుకున్నారు. నేను ముఖ్యమంత్రి కాగానే సీతక్కను, కొండా సురేఖను మంత్రులను చేశాను. కేసీఆర్ ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మంత్రి పదవి ఇస్తే.. నేను అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పదవి ఇచ్చాను. కేసీఆర్ తన కూతురిని ఎంపీని చేసిండు.. ఓడిపోతే ఎమ్మెల్సీని చేసిండు. నేను కడియం కావ్యను ఎంపీని చేశాను.. యశస్వినిని ఎమ్మెల్యేను చేశాను. కేసీఆర్ తన సడ్డకుని కొడుకు సంతోష్ రావును రాజ్యసభకు పంపిస్తే.. నేను మిత్రధర్మంతో వేం నరేందర్‌రెడ్డిని రాజ్యసభకు పంపించాను. కేసీఆర్ వినోద్‌రావును ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్‌ను చేసుకుంటే.. నేను ఉద్యమకారుడు కోదండరాంకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చాను. కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే తన కొడుకు కేటీఆర్‌ను పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్‌ను చేసుకున్నాడు. నేను.. మహేశ్‌గౌడ్‌ను పీసీసీ అధ్యక్షుడిని చేశాను. కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే ఆయన కుటుంబానికే లాభం. కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే అన్ని వర్గాల ప్రజలకు లాభం'' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా పరకాలలో, ములుగు జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభల్లో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధిపై చర్చించేందుకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని హరీశ్‌రావు, కేటీఆర్ కోరుతున్నారని, అయితే సెప్టెంబరులో శాసనసభ నిర్వహిస్తున్నామని, బావబామ్మర్దులే కాకుండా కేసీఆర్‌ను కూడా సభకు తీసుకురావాలని అన్నారు. 'పదేళ్లలో మీరేం చేశారో.. రెండున్నరేళ్లలో ప్రజలకు మేం ఏం చేశామో తేల్చుకుందాం' అని సీఎం సవాల్ చేశారు. కేసీఆర్ పదేళ్లలో పాలనలో ధనిక రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని సీఎం రేవంత్ ఆరోపించారు. రూ.6,500 వేల కోట్ల అప్పు మాత్రమే ఉన్న రాష్ట్రాన్ని.. కేసీఆర్ వచ్చాక అప్పులపాలు చేసి రూ.8.11 లక్షల కోట్ల అప్పులను వారసత్వంగా ఇచ్చారని మండిపడ్డారు. ఆ అప్పులకు వడ్డీ కిందనే ఏటా రూ. 75 వేల కోట్లు మిగతా 2లో..




### నేటి నుంచి

# అసెంబ్లీ

- 4 రోజుల పాటు వర్షాకాల సమావేశాలు
- డీఎస్సీ, గ్రూప్-1 సహా 10 అంశాలపై చర్చ
- సభ ముందుకు మొత్తం 7 బిల్లులు
- కీలకంగా బీసీ కోటా, స్థానిక సంస్థల బిల్లులు
- నేటి ఉదయం బీఏసీ సమావేశం

అమరావతి, (వార్త వేదిక సూర్య):

అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమవుతున్నాయి. నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాల్లో డీఎస్సీపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారం, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రూప్-1 నియామక పరీక్షలో జరిగిన అక్రమాలతో పాటు సుమారు 10 అంశాలపై చర్చించాలని అధికార పార్టీ భావిస్తోంది. కీలకమైన బీసీ రిజర్వేషన్ బిల్లుతో పాటు స్థానిక సంస్థల్లో ప్రత్యక్ష ఎన్నికకు సంబంధించిన బిల్లు కూడా ఈ సమావేశాల్లో ఆమోదించే అవకాశం ఉంది. ఈ రెండింటితో పాటు ప్రైవేటు యూనివర్సిటీల బిల్లు, ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ మానిటరింగ్ బిల్లు, అవయదానానికి సంబంధించిన బిల్లు.. మొత్తం ఏడు బిల్లులను ప్రవేశపెట్టనున్నారు. వర్షాకాల సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలను, ఎన్ని రోజుల పాటు సమావేశాలను నిర్వహించాలన్నదానిపై సోమవారం ఉదయం జరిగే బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. అధికార టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సోమవారం ఉదయం 8 గంటలకు వెంకటాయపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలతో నివాళులర్పించి అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకుంటారు. సమావేశాల తొలి రోజు డీఎస్సీపై చర్చ జరగనుంది. డీఎస్సీ నియామకాలపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేలా.. అర్థవంతమైన చర్చ చేయాలని అధికార పార్టీ భావిస్తోంది. దీంతో పాటు ఎల్‌నినో, వర్షాభావ పరిస్థితులు, నీటిపారుదల ప్రాజెక్టులు, జలధార, పంటలకు గిట్టుబాటు ధర, మిగతా 2లో..

### ఏనుగుల సంచార ప్రాంతాల్లో

# రాత్రివేళ గస్తీ

- అటవీ అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ ఆదేశాలు
- చంద్రగిరి ప్రాంతంలో ఏనుగుల గుంపు సంచారం

అమరావతి, (వార్త వేదిక సూర్య):



తిరుపతి జిల్లా చంద్రగిరి ప్రాంతంలో ఏనుగుల గుంపు సంచారం నేపథ్యంలో అక్కడి ప్రజలను అప్రమత్తం చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఏనుగుల కదలికలపై నిరంతరం పర్యవేక్షిస్తూ, డ్రోన్లతో వాటి సంచార మార్గాలను గుర్తించి సమీప గ్రామాల ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. ఆదివారం అటవీశాఖ అధికారులతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అటవీ సమీప గ్రామాల్లో రాత్రివేళ ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులు, ప్రజలు ఒంటరిగా పొలాలకు వెళ్లకుండా అవగాహన కల్పించాలన్నారు. ఏనుగుల వల్ల ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అవసరమైన చోట 'హనుమాన్' బృందాలు మోహరించి, క్షేత్రస్థాయి సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా మిగతా 2లో..




### నేడు సనత్‌నగర్

# టిమ్స్ ప్రారంభం

- వైద్యసేవలను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- 1082 పడకలు.. అందులో 300 ఐసీయూ బెడ్స్
- తొలుత ఓపీ సేవలు, నెల తర్వాత సర్జరీలు
- రూ.1126 కోట్లతో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మాణం
- 2360 పోస్టులు మంజూరు చేసిన సర్కారు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

సామాన్య ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో నిర్మించిన ప్రతిష్ఠాత్మక డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (డీఆర్ఎంసీఆర్ టిమ్స్) నేటి నుంచి ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభించనున్నారు. ప్రభుత్వ రంగంలో ఒకే దశలో నిర్మించిన అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా ఇది ప్రత్యేకతను సంతరించుకుంది. మొత్తం రూ.1126 కోట్ల వ్యయంతో 22.6 ఎకరాల విస్తీర్ణంలో, 11.70 లక్షల చదరపు అడుగుల నిర్మిత విస్తీర్ణంతో ఈ సమగ్ర వైద్య సముదాయాన్ని అభివృద్ధి చేశారు. నాలుగు బ్లాకులుగా నిర్మించిన ఈ ఆస్పత్రి 75 శాతం నీటి పొదుపుతో ఐజీబీసీ గోల్డ్ రేటింగ్ సాధించింది. ఆరు కీలక విభాగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా దీన్ని తీర్చిదిద్దారు. ఏఐ ఆధారిత న్యూమాటిక్ ట్యూబ్ వ్యవస్థను దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ రంగంలో నిర్మితమైన ఈ ఆస్పత్రిలో ఏర్పాటు చేయటం విశేషం. ఈ వ్యవస్థ ద్వారా రోగుల మిగతా 2లో..

# కల్తీకి కళ్లెం..



- టీజీ సేఫ్ పేరిట ఏకీకృత అథారిటీ
- ఫుడ్ సేఫ్టీ, డ్రగ్స్ కంట్రోల్ విభాగాల విలీనం
- కమిషనర్‌గా అవినాశ్ మహంతి నియామకం
- ఆగస్టు 15 నుంచే అమల్లోకి తెస్తూ జీవో జారీ
- తొలుత 'క్యూర్'లో ప్రయోగాత్మకంగా అమలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):



ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే కల్తీ రాయుళ్లు, నాసిరకం మందుల తయారీదారుల ఆట కట్టించే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఇప్పటివరకు వేర్వేరుగా పని చేస్తున్న ఫుడ్ సేఫ్టీ, ఔషధ నియంత్రణ మండలిని విలీనం చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ రెండు శాఖలను కలిపి టీజీ సేఫ్ (తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎస్సెన్షియల్ డ్రగ్స్) పేరుతో ఏకీకృత అథారిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తు ఉత్తర్వులు జారీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగస్టు 15 నుంచే ఈ వ్యవస్థ అమలులోకి వచ్చింది. ఇప్పటిదాకా రాష్ట్రంలో డ్రగ్స్ కంట్రోల్ విభాగం, ఫుడ్ సేఫ్టీ విభాగాల మధ్య సరైన కమ్యూనికేషన్ లేదు. దీంతో కల్తీ కేటుగాళ్లు చట్టంలోని లొసుగులను ఉపయోగించుకొని తప్పించుకుంటున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా, రెండింటినీ ఒకే గొడుగు కిందకు తెచ్చారు. దేశంలోని పలు అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఇప్పటికే విజయవంతమైన ఈ విధానం ద్వారా ప్రజారోగ్యానికి పూర్తి రక్షణ లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. రెండు శాఖలను విలీనం చేసినప్పటికీ, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్-2006, డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్-1940 కింద ఆయా అధికారులకు ఉన్న చట్టబద్ధ అధికారాలకు ఎలాంటి భంగం వాటిల్లదని తాజా జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసింది. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు స్వతంత్రంగా తమ చట్టపరమైన బాధ్యతలను నెరవేరుస్తారు. టీజీ సేఫ్ కమిషనర్ ఈ మొత్తం వ్యవస్థకు అధిపతిగా ఉంటారు. ప్రస్తుతం డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ జనరల్‌గా విధులు నిర్వర్తిస్తున్న అవినాశ్ మహంతికి టీజీసేఫ్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మిగతా 2లో..

### నేటి నుంచి జూనియర్ వైద్యుల

# సమ్మె ఉధృతం

- అత్యవసర వైద్యసేవలూ బంద్
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై వైద్యాధికారుల దృష్టి
- బోధనాస్పత్రుల్లో వైద్య సిబ్బందికి సెలవులు రద్దు




అమరావతి, (వార్త వేదిక సూర్య):

ప్రభుత్వ బోధనాస్పత్రుల్లో అత్యవసర వైద్య సేవలను బహిష్కరిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ప్రకటించింది. వారం రోజులుగా దశలవారీగా ఆందోళనలు చేస్తున్నా, ప్రభుత్వం స్పందించకపోవడంతో సోమవారం ఉదయం నుంచి క్యాజువాల్టీ, ఐసీయూ, శస్త్రచికిత్సలు వంటి అన్ని రకాల అత్యవసర వైద్య సేవలను బహిష్కరించాలని తీర్మానించినట్లు పేర్కొంది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్ శంకర్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జూడాలకు స్టైపెండ్ పెంచాలని, ప్రభుత్వ వైద్యుల ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు మించకూడదని, ఎన్ఎంసీ నిబంధనలను అనుసరించి బోధన సిబ్బందిగా పీహెచ్‌డీ అభ్యర్థుల రిక్రూట్‌మెంట్ 15 శాతం లోపే ఉండాలనే డిమాండ్లతో జూనియర్ డాక్టర్లు సమ్మెకు దిగారు. ఆగస్టు 15 సాయంత్రానికి ప్రభుత్వం నుంచి మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 89
సోమవారం 17 ఆగస్టు, 2026

## ఎలక్ట్రిక్ ఆటోలకు ఊతం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

హైదరాబాద్‌ను స్వచ్ఛమైన, సుస్థిరమైన, పర్యా వరణహిత ప్రజా రవాణా నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ రైజింగ్ విజన్–2047కు అనుగుణంగా 'తెలంగాణ ఆటో రిక్షా ఎలక్ట్రిక్ మార్పిడి పథకం–2026' రూపకల్పనకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలో పెట్రోల్, డీజిల్‌తో నడిచే ఆటో రిక్షాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చడం లేదా కొత్త ఎలక్ట్రిక్ ఆటోలతో భర్తీ చేయడం ద్వారా పట్టణ ప్రజా రవాణాను నెట్–జీరో కార్బన్ ఉద్గారాల దిశగా తీసుకెళ్లడమే పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రవాణా శాఖ గణాంకాల ప్రకారం నివారణ ప్రాంతంలో చెల్లుబాటు అయ్యే నమోదుతో 18,766 అర్హత కలిగిన ఆటోలు ఉన్నాయని మంత్రి తెలిపారు. వీటిలో 11,254 డీజిల్ ఆటోలు, 7,512 పెట్రోల్ ఆటోలు ఉన్నాయని వివరించారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి తన అవసరానికి అనుగుణంగా ప్రస్తుత ఆటోను ఎలక్ట్రిక్‌గా మార్చుకోవడం లేదా కొత్త ఎలక్ట్రిక్ ఆటో కొనుగోలు చేయడం అనే రెండు అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. ప్రస్తుత ఆటోను ఎలక్ట్రిక్‌గా మార్చుకునే వారికి అనుమతించిన ఎలక్ట్రిక్ కిట్, అమరిక, అవసరమైన పరికరాల వ్యయానికి రూ.1.50 లక్షల వరకు లేదా వాస్తవ వ్యయంలో తక్కువ మొత్తాన్ని ప్రభుత్వం ఆర్థిక సహాయంగా అందిస్తుందని తెలిపారు. పాత పెట్రోల్ లేదా డీజిల్ ఆటోను పూర్తిగా అప్పగించి కొత్త ఎలక్ట్రిక్ ఆటో కొనుగోలు చేసే వారికి రూ.1.50 లక్షల స్థిర సబ్సిడీ అందించనున్నట్లు వెల్లడించారు. ఈ పథకం అమలుకు రూ.200 కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించినట్లు మంత్రి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల నుంచి రూ.50 కోట్ల చొప్పున మొత్తం రూ.200 కోట్లు సమకూర్చే విధంగా ప్రతిపాదన రూపొందించామని చెప్పారు. పథకం పారదర్శకంగా అమలయ్యేలా రాష్ట్రస్థాయి స్టీరింగ్ కమిటీ, పథకం అమలు కమిటీ, జిల్లా మంజూరు కమిటీలతో మూడు అంచెల పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## ఏనుగుల సంచార ప్రాంతాల్లో రాత్రివేళ గస్తీ

(మొదటి పేజీ తరువాయి)

ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తప్పనిసరిగా అటవీ శాఖ సూచనలు పాటించాలని కోరారు. ఏనుగుల దాడితో జరిగే పంట, ఆస్తి నష్టాలపై నివేదికలు రూపొందించి బాధితులకు వెంటనే పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# కేసీఆర్‌ది ఫ్యామిలీ జస్టిస్..
# కాంగ్రెస్‌ది సోషల్ జస్టిస్

(మొదటి పేజీ తరువాయి)

చెల్లిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు తాను రోజుకు 18 గంటలు పని చేస్తున్నానని, ఏ రోజూ సెలవు తీసుకోలేదని అన్నారు. తమ ప్రభుత్వం రైతుల కోసం రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. కాళేశ్వరాన్ని కూలేశ్వరం చేసినప్పటికీ దేశం లో అత్యధికంగా వరి ధాన్యాన్ని పండిచామని చెప్పారు. 32 నెలల్లో ధాన్యం కొనుగోలుకు రూ.90 వేల కోట్లు రైతులకు చెల్లించామన్నారు. రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం 85 లక్షల మంది రైతులకు రూ.8,617 కోట్లు తొలి విడతలోనే మాఫీ చేశామని వెల్లడించారు. కేసీఆర్ ఐదేళ్లపాటు మంత్రివర్గంలో మహిళలకు చోటు కూడా కల్పించలేదని, తాను మాత్రం కొండా సురేఖ, సీతక్కను మంత్రులుగా తీసుకున్నానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మహిళల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. రక్త సంబంధం లేకపోయినా సీతక్కను సొంత సోదరిలా చూసుకుంటున్నానని, కేటీఆర్ మాత్రం జైలుకు వెళ్లివచ్చిన సొంత చెల్లిని ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని బయటకు పంపించారని ఆరోపించారు. కూతురిని బయటకు నెట్టేస్తుంటే కన్నతండ్రి.. ధృతరాష్ట్రుడిలా చూస్తుండిపోయారని విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని, తాజాగా పోలీస్, సివిల్ పోస్టులకు నోటిఫికేషన్లు ఇస్తున్నామని తెలిపారు. ఇక నుంచి దశలవారీగా నోటిఫికేషన్లను ఇస్తామన్నారు. కేసీఆర్ కుటుంబం రెచ్చగొడితే యువకులు రెచ్చిపోయి ఆందోళనలు చేయొద్దని, పోలీసు కేసుల్లో ఇరుక్కోవద్దని, తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.




ఇటీవల తెలంగాణ భవన్‌లో రక్తదాన శిబిరం పెట్టి, చివరికి ఆ రక్తాన్ని కూడా ప్రైవేటు ఆస్పత్రులకు అమ్ముకున్నారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం తమ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారంచేసి ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఇలాంటి కుట్రలు, కుతంత్రాలు తమను ఏమీ చేయలేవని, వెయ్యి మంది కేసీఆర్‌లు వచ్చినా వెంట్రుక కూడా పీకలేరని అన్నారు.

### సొంత చెల్లిని వెళ్లగొట్టిన కేటీఆర్..

రక్తం పంచుకుని పుట్టిన సొంత చెల్లెలికి ఆస్తిలో భాగం ఇవ్వాల్సి వస్తుందని మెడపట్టి ఇంట్లోంచి తోసేసిన ఘనుడు కేటీఆర్ అని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. సొంత చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి.. రాష్ట్రంలోని రెండు కోట్ల మంది ఆడబిడ్డలకు ఏం న్యాయం చేస్తాడని ప్రశ్నించారు. ములుగు జిల్లా కేంద్రంలో స మీకృత కలెక్టరేట్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పా టు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. కొడుకు దుర్మార్గంగా ప్రవర్తిస్తుంటే సరిదిద్దాల్సిన తండ్రి మౌనంగా ఉన్నాడంటే.. ఆ నేరంలో కేసీఆర్‌కూ సగం భాగం ఉన్నట్లేనన్నారు. మరోవైపు హరీశ్‌రావు.. రాష్ట్రంలో కరువు రావాలని, వర్షాలు కురవకూడదని, ప్రజలు చనిపోవాలని తమిళనాడు, కర్ణాటక వెళ్లి క్షుద్రపూజలు, చేతబడి చేయిస్తున్నారని ఆరోపించారు. అయితే వారు ఎన్ని పూజలు చేసినా దేవుడు తమ వైపే ఉన్నాడన్నారు. రామప్ప, వేయిస్తంభాల గుడి తరహాలోనే మేడారాన్ని ప్రపంచస్థాయి పర్యాటక క్షే త్రంగా తీర్చిదిద్దామని చెప్పారు. జంపన్నవాగు, మల్లూ రు ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి పొంగులేటి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ తదితరులు మాట్లాడారు.

# నేడు సనత్‌నగర్ టిమ్స్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

నుంచి పరీక్షలు చేసేందుకు సేకరించిన నమూనాలు ఒకటి నుంచి రెండు నిమిషాల్లోనే సంబంధిత పరీక్షా కేంద్రాలకు చేరతాయి. ఆస్పత్రిలోని నాలుగు ప్రధాన బ్లాకుల్లో మొత్తం 31 మేజర్, 6 మైనర్ ఆపరేషన్ థియేటర్లు ఇందులో ఉన్నాయి. డయాగ్నస్టిక్స్ విభాగంలో 17 పాథాలజీ ల్యాబ్‌లు, 12 మైక్రో బయాలజీ ల్యాబ్‌లు, 10 బయో కెమిస్ట్రీ ల్యాబ్‌లు, 5 ప్రత్యేక ల్యాబ్‌లు ఉన్నాయి. సాధారణంగా ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధి దశలవారీగా సంవత్సరాలపాటు కొనసాగుతుంటుంది. అందుకు భిన్నంగా టిమ్స్ సనత్‌నగర్‌ను ఒకే దశలో, ఒకే మాస్టర్‌ప్లాన్ కింద సంపూర్ణ సూపర్ స్పెషాలిటీ వైద్య సముదాయంగా ప్రభుత్వం తీర్చిదిద్దింది. ఆస్పత్రిలో మొత్తం 1,082 పడకలు, అందులో 300 ఐసీయూ పడకలు ఉన్నాయి. మొత్తం పడకల్లో దాదాపు 30 శాతం ఐసీయూలకు కేటాయించడం ద్వారా అత్యవసర, క్లిష్ట వైద్య సేవలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఈ ఆస్పత్రి కోసం సర్కారు 2360 పోస్టులను కూడా మంజూరు చేసింది. ఈ ఆస్పత్రిలో అత్యంత ప్రత్యేకమైన సాంకేతిక సదుపాయాల్లో ఏఐ ఆధారిత న్యూమాటిక్ ట్యూబ్ వ్యవస్థ ఒకటి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో దేశంలోనే తొలిసారిగా ఈ తరహా వ్యవస్థను ఇక్కడ ఏర్పాటు చేశారు. అత్యవసర విభాగం, ల్యాబ్‌లు, ఫార్మసీ, బ్లడ్ బ్యాంక్‌ల మధ్య కేవలం 1–2 నిమిషాల్లో ఈ విధానం ద్వారా తరలించవచ్చు. దీంతో పరీక్షల ఫలితాల కోసం సమయం తగ్గడంతోపాటు కలుషితమయ్యే ప్రమాదం తగ్గుతుంది. అవయవ మార్పిడి, కార్డియాక్ సైన్సెస్, ఆంకా లజీ, న్యూరో సైన్సెస్, నెఫ్రాలజీ, ట్రామా కేర్ వంటి ఆరు ప్రధాన రంగాల్లో టిమ్స్‌ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ప్రభుత్వం తీర్చిదిద్దింది. కిడ్నీ, కాలేయం, గుండె, బహుళ అవయవ మార్పిడి సేవలకు ఇక్కడ అవకాశం ఉంది. ఆధునిక కార్డియోథొరాసిక్ శస్త్రచికిత్సలు, లీనాక్ ఆధారిత రేడియోథెరపీ, 24 గంటల అత్యవసర వైద్య సేవలు, ఐసీయూ బ్యాక్‌పతో 30 క్లినికల్ విభాగాలు అందుబాటులో ఉన్నాయి. ఆస్పత్రిలో 3.0 టెస్లా ఎంఆర్ఐ, 128–స్లైస్ సీటీ స్కానర్, అధునాతన మామోగ్రఫీ యూనిట్, 5 ఎక్స్‌రే యంత్రాలు ఏర్పాటు చేశారు. రోగులతో వచ్చే సహాయకుల కోసం జీ+5 అంతస్తుల్లో నిర్మించిన ధర్మశాలలో 200 మందికి వసతి సదుపాయాలున్నాయి. 30 మృతదేహాల సామర్థ్యంతో మార్చురీతో పాటు, కేంద్ర వంటశాల, లాండ్రీ, మెడికల్ ఆక్సిజన్ పైప్‌లైన్ వ్యవస్థలకు ప్రత్యేక బ్లాకులు ఇందులో నిర్మించారు. ఇక్కడ తొలుత ఓపీ సేవలను అందించనున్నారు. ఓపీతో పాటు డే కేర్ సర్జరీలు కూడా చేస్తారు. అంటే ఒకేరోజులో ఆపరేషన్ చేసి డిశ్చార్జి చేస్తారన్న మాట. నెల రోజుల తర్వాత పూర్తిస్థాయిలో ఇన్‌పేషంట్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు.

## నేటినుంచి అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)

రైతుల సమస్యలపై చర్చ జరగనుంది. రెండో రోజు క్యాబినెట్ సమావేశంలో రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని బీసీ కమిషన్ నివేదికను ఆమోదించనున్నారు. దీంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యక్ష విధానాన్ని తీసుకొచ్చే అంశంపైన చర్చించనున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో పెట్టాల్సిన ఇతర బిల్లులను కూడా క్యాబినెట్‌లో ఆమోదించనున్నారు. క్యాబినెట్ ఆమోదం తర్వాత అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లుతో పాటు స్థానిక సంస్థల్లో ప్రత్యక్ష ఎన్నికకు సంబంధించిన బిల్లుపై చర్చించనున్నారు. మూడో రోజు గత వైసీపీ హయాంలో నిర్వహించిన గ్రూప్–1 నియామక పరీక్షలో జరిగిన అక్రమాలపై సిట్ నివేదిక ఆధారంగా చర్చించాలని భావిస్తున్నారు. అదే రోజు శాంతిభద్రతలపైనా చర్చ జరగనుంది. నాలుగో రోజు కూడా గ్రూప్–1పై చర్చ కొనసాగే అవకాశం ఉంది. దీంతోపాటు పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి కల్పన, సూపర్ సిక్స్ అంశాలపై చర్చ జరగనుంది.

## కల్తీకి కళ్లెం..

(మొదటి పేజీ తరువాయి)

### టీజీసేఫ్ కింద ఆరు విభాగాలు

**డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ విభాగం:** డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ చట్టం–1940 ప్రకారం లైసెన్సిం గ్, తనిఖీలు, శాంపిలింగ్, టెస్టింగ్, విచార ణలను చేపడుతుంది.

**ఫుడ్‌సేఫ్టీ విభాగం:** ఫుడ్‌సేఫ్టీ యాక్ట్–2006 ప్రకారం లైసెన్సింగ్, రిజిస్ట్రేషన్, తనిఖీలు, చట్టం అమలును పర్యవేక్షిస్తుంది.

**ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం:** ఇంటెలిజెన్స్ సమాచారం సేకరించడం, ప్రమాదకరమైన ప్రదేశాల్లో తనిఖీలు చేయడం, కేసులు నమోదు చేయడంలో ఆహార, ఔషధ విభాగాలకు సహకరిస్తుంది. ప్రారంభంలో దీని కోసం పోలీసు శాఖ నుంచి సిబ్బందిని డిప్యుటేషన్‌పై కేటాయిస్తారు.

**లీగల్-ప్రాసిక్యూషన్ విభాగం:** రెండు విభాగాలకు అవసరమైన చట్టపరమైన సలహాలు, కోర్టు కేసుల విచారణలో ప్రాసిక్యూషన్ మద్దతు అందిస్తుంది.

**లేబొరేటరీ విభాగం:** ఫుడ్ టెస్టింగ్, డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్‌లు ఈ విభాగం కిందకు వస్తాయి. దీని కింద రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పని చేస్తారు.

**పరిపాలనా విభాగం:** మానవ వనరులు, బడ్జెట్, ఖాతాలు, అడ్మినిస్ట్రేటివ్ అంశాలను చూసుకుంటుంది.

### ఆధునికీకరణకు రాష్ట్ర స్థాయి కమిటీ

హోటళ్లు, ఆహార తయారీ కేంద్రాలు, ఫార్మా పరిశ్రమలు అత్యధికంగా ఉన్న క్యూర్ రీజియన్ పరిధిలో టీజీసేఫ్‌ను తొలుత ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. ఇక్కడ వచ్చే ఫలితాలు, లోటుపాట్లను సరిదిద్ది రాష్ట్రవ్యాప్తంగా పూర్తి స్థాయిలో విస్తరిస్తారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సమర్థవంతంగా సాగేందుకు తగినంత మంది పోలీసు సిబ్బందిని టీజీ సేఫ్‌కు కేటాయించాలని డీజీపీని సర్కారు ఆదేశించింది. దీని అమలుకు అవసరమైన బడ్జెట్ కేటాయింపులు చేయడంతో పాటు ఖాళీగా ఉన్న పోస్టులను డిప్యుటేషన్, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ పద్ధతుల్లో భర్తీ చేసేందుకు అనుమతినిచ్చింది.

## నేటి నుంచి సమ్మె ఉధృతం

(మొదటి పేజీ తరువాయి)

సంతృప్తికరమైన లిఖితపూర్వక హామీ లేదా నిర్ణయం వస్తుందని ఆశించామని తెలిపారు. నిర్దేశిత గడువులోపు ఎలాంటి స్పందన లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో మూడోదశ ఆందోళనలకు దిగుతున్నామని వివరించారు. దీనివల్ల ఎదురయ్యే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.

# ఆదర్శ పోలీస్..
# అంజపల్లి నాగమల్లు

ఖాకీ... బయటికి చూస్తే క్రమశిక్షణకు, కఠినత్వానికి ప్రతీక. కానీ ఆ ఖాకీ చాటున సున్నితమైన హృదయం ఉంటే... ఆ కఠినత్వం కరుణగా మారుతుంది. ఆ హృదయం ఆపదలో ఉన్నవారికి అండగా నిలిస్తే ఖాకీ కవచమవుతుంది. కన్నీరు కారుతున్న ఇంటికి ఆపద్బాంధవుడవు తుంది. ఆకలితో అలమటించే కడుపుకు అన్నమవుతుంది. గూడు లేని నిరుపేదకు నీడవుతుంది. మూఢనమ్మకాల చీకటిలో కొట్టుమిట్టాడుతున్న సమాజానికి విజ్ఞాన జ్యోతిగా వెలుగుతుంది. ఖాకీ ధరించిన ప్రతి ఒక్కరూ విధి నిర్వహిస్తారు. కానీ విధిని దాటి బాధ్యతను, బాధ్యతను దాటి మానవత్వాన్ని ఆచరించేవారు అరుదు. అలాంటి అరుదైన ఖాకీధారుల్లో ఒకరు అంజపల్లి నాగమల్లు. పోలీసు ఉద్యోగాన్ని కేవలం జీవనోపాధిగా కాకుండా ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావించిన ఉన్నతమైన ఆలోచన ఆయనది. అందుకే ఆయన అడుగు ఆపదలో ఉన్నవారి వైపే పడుతుంది. చేయి అవసరమైన వారికి అండగా నిలుస్తుంది. కలం సమాజ చైతన్యానికి అక్షరాయుధమవుతుంది. ఆయన ప్రయాణం ఒక పోలీసు అధికారి సేవా ప్రస్థానం మాత్రమే కాదు... ఖాకీ చాటున దాగిన కవి హృదయం, మానవతా దృక్పథం, సామాజిక బాధ్యతకు అద్దం.

### నిరుపేద ఇంట పుట్టి... నిబద్ధతతో ఎదిగి

అంజపల్లి నాగమల్లు తల్లిదండ్రులు లక్ష్మయ్య, నర్సమ్మ. సూర్యాపేట జిల్లా నూతన్‌కల్ మండలం చిల్పకుంట్ల గ్రామానికి చెందిన ఆయన నిరుపేద కుటుంబంలో జన్మించారు. కష్టాన్నే పెట్టుబడిగా చేసుకుని జీవితంలో ఎదిగారు. స్థానిక పాఠశాలలో ఐదో తరగతి వరకు చదివారు. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు నూతన్‌కల్‌కు మూడు కిలోమీటర్లు నడిచి వెళ్లి విద్యాభ్యాసం చేశారు. కోదాడలో ఇంటర్మీడియట్, సూర్యాపేటలో డిగ్రీ, నల్లగొండలో టీటీసీ పూర్తి చేశారు. ఆ తర్వాత ఎంఎస్సీ (సైకాలజీ), డీఈడీ, ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం, పీజీడీఆర్‌డీ వంటి ఉన్నత విద్యార్హతలు సాధించారు. చదువుపై ఉన్న తపనకు పేదరికం ఏమాత్రం అడ్డుకాలేదు.

### చదువుకోసం... కష్టాన్నే నమ్ముకుని

కుటుంబంలో అన్న మధుసూదన్, తమ్ముడు జనార్దన్, చెల్లెలు మానస. నలుగురి చదువుల బాధ్యత కుటుంబంపై ఆర్థిక భారం మోపింది. అయినా వెనుకడుగు వేయలేదు. పదో తరగతి తర్వాత హైదరాబాద్‌లో రోజుకు రూ.30 కూలీకి పనిచేశారు. వచ్చిన సంపాదనను



చదువుకే వినియోగించారు. ఇంటర్మీడియట్ అనంతరం డిగ్రీ చదువుతూనే సెలవుల్లో కూలి పనులు చేశారు. అలా సంపాదించిన సొమ్మును మళ్లీ విద్యకే ఖర్చు చేశారు. తనతోపాటు కుటుంబంలోని తోబుట్టువులను కూడా ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దారు. అన్న మధుసూదన్ ఐఐటీ గువాహటిలో ఎంటెక్ పూర్తి చేసి ప్రస్తుతం విశాఖపట్నంలోని బీహెచ్ఈఎల్‌లో అదనపు జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. చెల్లెలు మానస ప్రభుత్వ వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తమ్ముడు జనార్దన్ ఎంఈడీ, బీఈడీ పూర్తి చేసి ఉద్యోగ పరీక్షలకు సిద్ధమవుతున్నారు.

### రెండు ఉద్యోగాల్లో... ఒక్క ఎంపిక

టీటీసీ అనంతరం డీఎస్సీతోపాటు పోలీసు నియామక పరీక్షలోనూ నాగమల్లు ఎంపికయ్యారు. ఉపాధ్యాయ వృత్తి ద్వారా భావితరాలను తీర్చిదిద్దే అవకాశం ఉన్నప్పటికీ... ప్రత్యక్షంగా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో పోలీసు శాఖను ఎంచుకున్నారు. ఎస్సైగా పోలీసు సేవలో అడుగుపెట్టారు.

### ఉద్యోగం కాదు... సేవా ఉద్యమం

సబ్ ఇన్స్పెక్టర్‌గా అంబర్ పేట హెడ్ క్వార్టర్స్‌లో, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్‌గా ట్రాఫిక్ ఎల్.బి నగర్‌లో, హైదరాబాద్ ట్రాఫిక్ విభాగం లో పనిచేసి ప్రస్తుతం కార్ హెడ్ క్వార్టర్ హైదరాబాద్ లో విధులు నిర్వహిస్తున్నారు. పోలీసు విధులను కేవలం ఉద్యోగంగా కాకుండా సేవా బాధ్యతగా భావించారు. ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రత, ప్రయాణికుల సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఎల్బీనగర్‌లో పనిచేసిన సమయంలో సమాజానికి తన వంతు సేవ చేయాలనే సంకల్పంతో అనేక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

### వీధిలో జీవిస్తున్న తల్లీకొడుకులకు... గూడు

80 ఏళ్ల వృద్ధురాలు, 55 ఏళ్ల వికలాంగ కుమారుడు వీధిలో జీవిస్తున్న విషయం తెలుసుకుని నాగమల్లు చలించిపోయారు. వారికి ఓ గూడు కల్పించాలని నిర్ణయించారు. చేతిలో డబ్బు లేకపోవడంతో తన బంగారు ఉంగరంతోపాటు కుమార్తె బంగారు గొలుసు, గాజులను తాకట్టు పెట్టారు. ఆ సొమ్ముతో నెలలోపే వారికి గది నిర్మించి అందించారు.

### పూరిగుడిసె నుంచి... పక్కా ఇంటికి

మరో నిరుపేద కుటుంబం పరిస్థితి ఆయనను కదిలించింది. 70ఏళ్ల తల్లి, 30ఏళ్ల కుమార్తె, మనవరాలు పూరిగుడిసెలో జీవిస్తున్న విషయం గుర్తించి వారికి రెండు గదుల పక్కా ఇల్లు నిర్మించి ఇచ్చారు. కొత్త దుస్తులు అందించి గౌరవంగా గృహప్రవేశం చేయించారు. ఇంకా పలువురు నిరుపేదలకు ఆర్థిక సాయం చేశారు. పేద విద్యార్థుల చదువుకు దాతల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

### 50 సార్లు రక్తదానం... 2,000 మందికి స్ఫూర్తి

రక్తం అవసరమైన ప్రతి సందర్భంలో ముందుండే నాగమల్లు ఇప్పటివరకు సుమారు 50 సార్లు రక్తదానం చేశారు. రోడ్డు ప్రమాద బాధితులు, గర్భిణులు, అత్యవసర వైద్యం అవసరమైన వారికి తన రక్తాన్ని అందించారు. తాను మాత్రమే కాకుండా సుమారు 2,000 మందిని రక్తదానానికి ప్రేరేపించారు.

### ప్రమాద బాధితులకు... ఆపద్బాంధవుడు

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన సుమారు 300 మందికి స్వయంగా ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రులకు తరలించారు. అవసరమైన వైద్య ఖర్చుల్లోనూ తన వంతు సాయం చేశారు. జిల్లాకు చెందిన ఎవరైనా మృతి చెందిన సందర్భాల్లో అంత్యక్రియలకు అవసరమైన వాహనాలు, ఇతర ఖర్చుల కోసం పలువురికి ఆర్థిక సాయం అందించారు. హైదరాబాద్‌ను భారీ వర్షాలు ముంచెత్తిన సమయంలోనూ ఆయన సేవలు కొనసాగాయి. నిత్యావసర సరుకులు, తాగునీరు, ఆహార పదార్థాలను స్వయంగా సేకరించి బాధితుల ఇళ్ల వద్దకు చేర్చారు. వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు



సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

### కరోనా వేళ... 30 వేల మందికి అన్నదానం

కరోనా మహమ్మారి సమయంలో ఉపాధి కోల్పోయిన వలస కార్మికుల పరిస్థితి దయనీయంగా మారింది. ఆ సమయంలో సుమారు రెండు నెలలపాటు తన సొంత ఖర్చులతో దాదాపు 30 వేల మందికి అన్నదానం చేశారు. ఇటుక బట్టీల్లో పనిచేసే కార్మికులు, ఇతర వలస కార్మికులకు కరోనా నివారణపై అవగాహన కల్పించారు. మాస్కులు, నిత్యావసర సరుకులు పంపిణీ చేసి అండగా నిలిచారు.

### పాటలతో... ప్రజల్లో చైతన్యం

సమాజానికి సందేశాన్ని చేరవేయడంలో తనదైన మార్గాన్ని ఎంచుకున్నారు. ట్రాఫిక్ నిబంధనలు, ఆన్‌లైన్ మోసాలు, గంజాయి, డ్రగ్స్ దుష్పరిణామాలపై పాటలు, నాటికలు, బుర్రకథల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించారు. స్వయంగా పాటలు రాసి పాడుతూ ప్రజలను చైతన్యపరిచారు.

ట్రాఫిక్ భద్రతపై ఆయన పాడిన
"రయ్యూ రయ్యు బైక్ పైన
జోరు తగ్గియ్ కుర్రోడా...
అది బొక్కా బోర్లా పడ్డాదంటే
ప్రాణం పోతది పిల్లోడా..."
అనే పాట యువతను ఆలోచింపజేసింది.
అదేవిధంగా గంజాయి దుష్ప్రభావాలపై—
"వద్దొద్దు గంజాయి... ప్రాణం తీస్తుందయో
అంటుకుంటే బతుకు ఆగం చేస్తుందయో...
గంజాయి మన బతుకులో గండమయ్యిందయ్యో
అందుకే గంజాయి జోలికి పోవద్దయ్యో..."
అంటూ హెచ్చరించారు.

అత్యవసర సమయంలో పోలీసుల సహాయం పొందేందుకు "అందరూ గుర్తుంచుకోండి... వంద నంబర్. మనలను ఆపదల్లో ఆదుకునే ఫోన్ నంబర్" అంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. కదిలే ధైర్యం పోలీసంటే... కలిగే స్థైర్యం పోలీసుంటే.. మెరిసే వేగం పోలీసుంటే... కురిసే స్వేదం పోలీసంటే.. భూగోళాన్ని చుట్టేస్తాం. మెరుపును సైతం పట్టేస్తాం.. "నింగితో నేలకు నిచ్చెన వేసి.. ఆకాశంలో విహరిస్తాం.. చేతులెత్తి మొక్కుతున్న చెట్టును నేను.. జీవజాతి మనుగడకు తొలి మెట్టును నేను.." అంటున్న ఆ ఖాకీ కలం కోయిల పేరు అంజపల్లి ఇలా ఖాకీ వనంలో కళాకారుడిగానూ ఆయన ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.

### సామాజిక మాధ్యమాల్లోనూ... సేవా సందేశం

నాగమల్లు నిర్వహించే సామాజిక, అవగాహన కార్యక్రమాలకు సామాజిక మాధ్యమాల్లో విశేష స్పందన లభిస్తోంది. మూఢనమ్మకాలు, గంజాయి, మాదకద్రవ్యాలు, ట్రాఫిక్ నిబంధనలు, ఆన్‌లైన్ మోసాలు తదితర అంశాలపై ఆయన రూపొందించే అవగాహన కార్యక్రమాలను పెద్ద సంఖ్యలో ప్రజలు అనుసరిస్తున్నారు. 30వేల మందికిపైగా ఫాలోవర్స్ ఉన్నట్లు సమాచారం.

### మూఢనమ్మకాలపై... సాహస ప్రదర్శనలు

మూఢనమ్మకాల నిర్మూలన కోసం వినూత్న పద్ధతుల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కళ్లకు గంతలు కట్టి బైక్ నడపడం వంటి సాహస ప్రదర్శనలతో పాటు మాయాజాలాల వెనుక ఉన్న శాస్త్రీయ వాస్తవాలను ప్రజలకు వివరించారు. మూఢనమ్మకాల బారిన పడి అమాయకులు నష్టపోకూడదనే ఉద్దేశంతో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే కార్యక్రమాలు చేపట్టారు.

### సేవలకు... సత్కారాలు

ప్రజాసేవ, పోలీసు విధుల్లో చూపిన ప్రతిభకు నాగమల్లు పలు పురస్కారాలు అందుకున్నారు. 2018లో ఉత్కృష్ట సేవా పథకం, 2023లో యాంటీ కరప్షన్ పర్సన్ ఆఫ్ ఇండియా జాతీయ అవార్డు, 2025లో పోలీసు సేవా పథకం సహా అనేక పురస్కారాలు వరించాయి.

### లంచానికి వ్యతిరేకంగా... గళం

పోలీసు విధుల్లో నిబద్ధతతో పాటు అవినీతికి వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం కల్పించడానికీ ఆయన ప్రాధాన్యం ఇస్తున్నారు. లంచం తీసుకోవద్దని, నిజాయితీతో జీవించాలని తన ప్రసంగాలు, అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు సందేశం ఇస్తున్నారు.

### ఆదర్శం... వ్యవస్థకు బలం

అంజపల్లి నాగమల్లు వంటి వారు వ్యవస్థలో ఉండటం పోలీసు శాఖకు గౌరవం. విధిని బాధ్యతగా... బాధ్యతను సేవగా... సేవను మానవత్వంగా మలుచుకున్న ఇలాంటి వ్యక్తులు సమాజానికి ఆదర్శం. పోలీసు అంటే కేవలం నేరాలను అరికట్టే వ్యవస్థ మాత్రమే కాదని... అవసరమైన వేళ ప్రజల పక్కన నిలిచే భరోసా అని తన సేవల ద్వారా నాగమల్లు చాటిచెబుతున్నారు. ఒక్కరి సేవ ఆదర్శంగా నిలిస్తే... మరెందరికో స్ఫూర్తి అవుతుంది. ఇలాంటి సేవాభావం వ్యవస్థలో విస్తరించినప్పుడే ప్రజల్లో పోలీసులపై విశ్వాసం మరింత బలపడుతుంది. ఖాకీపై గౌరవం పెరుగుతుంది.

విధి నిర్వహణలో నిబద్ధత...
సేవలో మానవత్వం...
సమాజ చైతన్యంలో సృజనాత్మకత...
ఈ మూడు కలగలిసిన అంజపల్లి నాగమల్లు ప్రయాణం... ఖాకీకి ఓ ఆదర్శ పాఠం. ప్రజల కోసం పరితపించే ప్రతి మనసుకు ఓ స్ఫూర్తి.

గడగోజు రవీంద్రాచారి.
జర్నలిస్టు. 9848772232

సోమవారం
17 ఆగస్టు 2026
సంపుటి : 2
సంచిక : 89
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
GENERALNEWS
https://epaper.vaarthavedikasurya.com
యాదాద్రి భువనగిరి


## రంగారెడ్డి



### జాంద్ర సంఘం భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, ఆగస్టు 16 ( వార్త వేదిక సూర్య ) :



కాటేడాన్ పరిధిలో తెలంగాణ జాంద్ర సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన జాంద్ర సంఘం భవనాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, జాంద్ర సంఘం భవనాన్ని అతి తక్కువ కాలంలోనే ఎంతో చక్కగా నిర్మించుకోవడం అభినందనీ యమన్నారు. ఏ సంఘానికైనా అండగా ఉంటూ తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. సంఘాలు బలంగా ఉంటేనే సమాజం మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ఇంతమంది జాంద్ర సంఘం సభ్యులు, ప్రజలు కార్యక్రమానికి హాజరు కావడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాంద్ర సంఘం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోట్ల రామస్వామి, తెలంగాణ జాంద్ర సంఘం అధ్యక్షులు బుగుడి అనూప్ కుమార్, కాటేడాన్ అధ్యక్షులు కామర్తి ఎల్లప్ప, దేవరకొండ వెంకటేష్, శ్యామ్ లింగం, నిఖిల్, శ్రీనివాస్, నరేష్, సానే కిట్టు తదితరులతో పాటు జాంద్ర కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### రంగారెడ్డి జిల్లా ప్రజా చైతన్య యాత్ర వాల్ పోస్టర్లు విడుదల

రాజేంద్రనగర్, ఆగస్టు 16 ( వార్త వేదిక సూర్య ) :



బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 17 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనున్న రంగారెడ్డి జిల్లా ప్రజా చైతన్య యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆదివారం కొత్తూరు మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతుంది

**పార్కు స్థలాలను అమ్మి భవిష్యత్తును అంధకారం చేస్తుంది**

**కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టండి... బిఆర్ఎస్ నేత అశ్వంత్ కుమార్**

కూకట్ పల్లి, ఆగస్టు 16 (వార్త వేదిక సూర్య) :



ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ నేడు ప్రజా వ్యతిరేక పాలన చేస్తుందని బిఆర్ఎస్ నేత అశ్వంత్ దుయ్యబట్టారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలకు లక్ష రూపాయలకు తోడు తులం బంగారం ఇస్తానన్న రేవంత్ రెడ్డి సర్కారు నేడు ఆ లక్ష రూపాయలకు కూడా దిక్కు లేకుండా చేసిందని.. నిరుపేదల ఆడబిడ్డలకు ఉపయోగప డుతుందని ఆనాడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకాన్ని ప్రారంభిస్తే దానికి చట్టపద్ధత లేదు అంటూ దాన్ని కూడా ఆపడం ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అని అన్నారు. ఉన్న స్థలాలను అమ్మేసి డబ్బులు చేసుకుని కనీసం చిన్నపిల్లలుకు ఉపయోగపడే పార్కు స్థలాలును కూడా అమ్మి వారి భవిష్యత్తును అంధకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పాతిపెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. 420 అబద్ధపు హామీలను చెప్పి అధికారంలోకి వచ్చి నేడు అన్ని రంగాలను భ్రష్టు పట్టించిన ఈ ప్రభుత్వానికి త్వరలోనే బుద్ధి చెబుతావని ప్రజలు కూడా ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ ప్రజా వ్యతిరేక పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి వారి వైఫల్యాన్ని ఎండగట్టే బాధ్యత తీసుకుంటామని మా నాయకుడు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచనలతో ముందుకు వెళ్తామని సందర్భంగా అశ్వంత్ తెలియజేశారు.

# మహేశ్వరంలో 'ఆర్యన్ డిజిటల్ ప్రింటింగ్ ప్రెస్' ప్రారంభం





**ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం**




మహేశ్వరం ఆగస్టు 16 వార్త వేదిక సూర్య

మహేశ్వరం మండల కేంద్రంలో ఆర్యన్ డిజిటల్ ప్రింటింగ్ ప్రెస్ ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రెస్‌ను లాంఛనంగా ప్రారంభించారు. నిర్వాహకులను అభినందించారు. వేగం, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి: ఎమ్మెల్యే ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రింటింగ్ ప్రెస్‌కు వచ్చే వినియోగదారులతో మర్యాదగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. వారి అవసరాలకు సంబంధించిన వివరాలను స్పష్టంగా తెలియజేస్తూ, ఆర్డర్లను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం డిజిటల్ రంగంలో సాంకేతికత వేగంగా మారుతోందని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంతో అనేక డిజైనింగ్ పనులు తక్కువ సమయంలో పూర్తవుతున్నాయని తెలిపారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ప్రింటింగ్ రంగంలోనూ వేగం, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సేవలు అందిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

మహేశ్వరం మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం కుమారుడు స్వర్ణగంటి పోశెట్టి,ఈ ప్రింటింగ్ ప్రెస్‌ను ఏర్పాటు చేశారు. స్థానికంగా బ్యానర్లు, డిజిటల్ పోస్టర్లు, ఫ్లెక్సీలతో పాటు ఇతర ప్రింటింగ్ పనులకు సంబంధించిన సేవలను అందించేందుకు ప్రెస్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్కులు, ఆటస్థలాలు పిల్లల హక్కు

**వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది**

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**పార్కు స్థలాన్ని కూడా అమ్మొద్దు".. సీఎం రేవంత్‌రెడ్డికి చిన్నారుల విజ్ఞప్తి**

కూకట్‌పల్లి, ఆగస్టు 16 (వార్త వేదిక సూర్య) :

హైదర్‌నగర్ మిత్ర హిల్స్ ప్రాంతంలో పార్కు కోసం కేటాయించిన స్థలాన్ని విక్రయించవద్దంటూ స్థానికులు చేపట్టిన ఆందోళనకు చిన్నారులు సైతం మద్దతుగా నిలిచారు. తమ ఆటస్థలాన్ని కాపాడాలని, పార్కు స్థలాన్ని ఇతర అవసరాలకు వినియోగించకుండా రక్షించాలని చిన్నారులు ప్రభుత్వాన్ని కోరారు. ధర్నాలో చిన్నారులు పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. "మేము ఆడుకోవడానికి స్థలం ఎక్కడ ఉంది? పార్కు స్థలాన్ని కూడా అమ్మేస్తే మేమెక్కడ ఆడుకోవాలి?" అంటూ వారు ప్రశ్నించారు. మిత్ర హిల్స్‌లో పిల్లలు, వృద్ధులు, స్థానిక ప్రజలకు ఉపయోగపడే పార్కు స్థలం భవిష్యత్ తరాలకు ఎంతో అవసరమని స్థానికులు పేర్కొన్నారు. ఇప్పటికే నగరంలో ఆటస్థలాలు, పార్కుల కొరత ఉందని, ఉన్న పార్కు స్థలాలను కూడా విక్రయిస్తే పిల్లలకు ఆడుకునే అవకాశం లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. "పార్కులు, ఆటస్థలాలు పిల్లల హక్కు. వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మా పార్కు స్థలాన్ని కాపాడండి" అంటూ చిన్నారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. చిన్నారులు సైతం ధర్నాలో పాల్గొని "పార్కు స్థలాన్ని అమ్మొద్దు.. మా ఆటస్థలాన్ని కాపాడండి" అంటూ నినాదాలు చేయడం అక్కడి వారిని ఆకట్టుకుంది. ప్రభుత్వం స్పందించి పార్కు స్థలాన్ని పరిరక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

**పార్కు స్థలం కోసం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు స్థానికులు ఫిర్యాదు**

శేర్లింగంపల్లి నియోజకవర్గం హైదర్నగర్ డివిజన్ మిత్రాహిల్స్ కాలనీలో పార్కు స్థలాన్ని హెచ్ఎండిఏ అధికారులు అమ్మకం కోసం నోటిఫికేషన్ వేశారని ఎన్నో సంవత్సరాలుగా అపార్ట్మెంట్లో ప్లాట్లు కొనుక్కొని ఉద్యోగాలు చేస్తూ సాయంకాలం సమయంలో పిల్లలతో కలిసి జాగింగ్ చేస్తూ ఉండే పార్క్ స్థలాన్ని అమ్మకం చేపడుతున్నారని కాలనీవాసులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి ఫిర్యాదు చేయగా కాలనీవాసులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ రెండున్నర ఏళ్లలో ప్రభుత్వ భూములను అమ్మడమే తప్ప ప్రజలకు ఇచ్చే సంక్షేమాలు గాలికి వదిలేసి అభివృద్ధిని పక్కనపెట్టి ఎన్నో ఏళ్లగా కాపాడుకున్న భూములను కాంగ్రెస్ సర్కార్ అమ్మేస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం




హైదర్ నగర్ డివిజన్ మిత్ర హిల్స్ కాలనీలో 2002 నుండి ప్రభుత్వ పార్కు కోసం కేటాయించిన భూమిని కాలనీలో బిల్డింగులు నిర్మించుకొని మధ్యలో పార్క్ ఉండడం వల్ల ఉదయం, సాయంకాలం పాదాచార్యులు వాకింగ్ చేసుకోవడం చిన్నపిల్లలు ఆడుకోవడానికి కాలనీకి ఆక్సిజన్ ఇచ్చే మార్పుని సైతం అమ్మడానికి హెచ్ఎండిఏ అధికారులు టెండర్ నోటిస్ వేయడంతో మిత్ర హిల్స్ కాలనీవాసులంతా ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వేనెంబర్ 65 లో ఒక ఎకరం 30 గుంటలు ప్రభుత్వ భూమి పార్కు కోసం కేటాయిస్తే దాంట్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుచరులు సైతం కబ్జాలు చేసి ఇండ్లు కట్టుకుంటే మిగిలిన పార్కు భూమిని సైతం వేలం వేసి అమ్మడానికి చూస్తుంటే ప్రజలందరూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మా పార్కు మాకు కావాలని, మా పార్క్ ని అమ్మ వద్దని చిన్నపిల్లలు సైతం చెప్పే మాటలను రేవంత్ సర్కార్ విని పార్కు స్థలం వేలం వెనక్కు తీసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సిద్ధం శ్రీకాంత్, సంజీవరెడ్డి, సుబ్బరాజు, నవతారెడ్డి, సతీష్ రావు, అనిల్ రెడ్డి, నక్క శ్రీనివాస్, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వాజ్‌పేయి చేసిన సేవలు చిరస్మరణీయం

**వాజ్‌పేయి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి**

**భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయికి ఘన నివాళులర్పించిన బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్**

బాలానగర్, ఆగస్టు 16 (వార్త వేదిక సూర్య) :



భారత రాజకీయాల్లో విలువలు, సిద్ధాంతాలు, నిబద్ధతకు ప్రతీకగా నిలిచిన మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ ఘనంగా నివాళులర్పించారు. వాజ్‌పేయి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంచి మహేందర్ మాట్లాడుతూ.. దేశ సేవనే జీవిత ధ్యేయంగా భావించి, భారతదేశ అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత అటల్ బిహారీ వాజ్‌పేయి అని కొనియాడారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి పనిచేసిన అరుదైన రాజకీయ నాయకుడు వాజ్‌పేయి అని అన్నారు. దేశ సమగ్ర అభివృద్ధి, జాతీయ సమైక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వాజ్‌పేయి ప్రసంగాలు, దేశభక్తి, స్ఫూర్తి, ఆదర్శాలు నేటి తరానికి కూడా మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. "వాజ్‌పేయి ఆశయాలను ఆచరణలో పెట్టి, ఆయన చూపిన ప్రజాసేవా మార్గంలో ముందుకు సాగడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి" అని కాంచి మహేందర్ పేర్కొన్నారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.



### ఒశ్రీ పోచమ్మ మైసమ్మ అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించిన అంబర్ నగర్ ప్రెసిడెంట్ - కొండ కిషోర్ గౌడ్

సికింద్రాబాద్, ఆగస్టు 16(వార్త వేదిక సూర్య)

బోనాల ఉత్సవాలు పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్ శ్రీ పోచమ్మ మైసమ్మ అమ్మవారికి అంబ నగర్ ప్రెసిడెంట్ కొండ కిషోర్ గౌడ్ ఓడి బియ్యం సమర్పించారు. ఈ సందర్భంగా కొండ కిషోర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరికీ ఆ యొక్క అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు నేతలు ఉన్నారు

### తకారాబస్తీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, ఆగస్టు 16(వార్త వేదిక సూర్య)



ఆహ్వానంతకారాబస్తీ ప్రజల ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా తకారాబస్తీ ప్రజల తరపున యెడ్డల మధుకర్ (మధు) స్థానిక ప్రజలు, స్నేహితులు, శ్రేయోభిలాషులందరినీ వేడుకలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ..2005 సంవత్సరం నుంచి ప్రతి ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నామని, అందరి సహకారం మరియు ఆదరణతో ఈ ఏడాది 22వ సంవత్సరం వేడుకలను కూడా మరింత ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుకర్ ఎడ్ల, రాజు గాంధీ, అజర్ మసూసి, ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేదలను నివసించే ప్రాంతంలో సుమని క్లినిక్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం

**ఈ ప్రాంతంలో నివసించే ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలి**

**పిఏసీ చెర్మెన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**

కూకట్ పల్లి, ఆగస్టు 16 (వార్త వేదిక సూర్య) :



శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్, హనుమాన్ నగర్ లో నూతన సుమని హెల్త్ అండ్ రిహాబీటేషన్ క్లినిక్ ను మాజీ కార్పొరేట్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు చంద్రకాంత్ రావు, జిల్లా గణేష్ తోపాటు కలిసి స్థానిక ఎమ్మెల్యే పిఏసీ చెర్మెన్ అరేకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ సుమని క్లినిక్ యజమాని డాక్టర్ సుకన్య ను అభినదించారు. అలాగే ఇక్కడ నివసించే కుటుంబాలు పేద మధ్యతరగతి వారు ఎక్కువగా ఉంటారని, వారికి నాణ్యమైన వైద్యం అందించాలని చెప్పారు. ఇక్కడ జనరల్ ఫిజిషన్, స్పీచ్ తెరాపి, ఫిజియో తెరాపి వైద్యులు అందుబాటులో ఉండడం విశేషం, మంచి వైద్యం అందించి ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీ పెద్దలు, వైద్య నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

### పద్మశాలి హ్యాండ్లూమ్ భవనం, పీహెచ్‌టీ షాపింగ్ మాల్ ప్రారంభం

ఉప్పల్, ఆగస్టు 16, (వార్త వేదిక సూర్య)


ఉప్పల్ పద్మశాలి హ్యాండ్లూమ్ భవనంలో పీహెచ్‌టీ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బడ్జెట్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ పి. జలంధర్ రెడ్డి పాల్గొని షాపింగ్ మాల్‌ను సందర్శించారు.

ఈ సందర్భంగా బీసీ స్మార్ట్ స్టేట్ ఉపాధ్యక్షులు, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు, పద్మశాలి హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్ మేనేజింగ్ పార్ట్‌నర్ గుజ్జ సత్యం ఆధ్వర్యంలో జలంధర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా బడ్జెట్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ పి. జలంధర్ రెడ్డి మాట్లాడుతూ.. పద్మశాలి హ్యాండ్లూమ్ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఇలాంటి షాపింగ్ మాల్స్ ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. చేనేత కార్మికులు, వ్యాపారులకు ప్రోత్సాహం లభించేలా ప్రతి ఒక్కరూ స్వదేశీ చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని సూచించారు. పద్మశాలి హ్యాండ్లూమ్ భవనం ద్వారా నాణ్యమైన చేనేత, వస్త్ర ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు.

కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, వ్యాపారవేత్తలు, నిర్వాహకులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 89
సోమవారం 17 ఆగష్టు 2026



# వ్యవసాయ పొలంలో కేబుల్ వైర్ చోరీ...

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 16(వార్త వేదిక సూర్య):**
మహబూబ్ నగర్ జిల్లాలోని నవాబుపేట మండలం దేపల్లి శివారులో వ్యవసాయ పొలమే లక్ష్యంగా దుండగులు చేతివాటం ప్రదర్శించారు. బోరు మోటార్ నుంచి వాటర్ సంపునకు కనెక్షన్ ఇచ్చిన ఖరీదైన కేబుల్ వైర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు రాత్రికి రాత్రే కత్తిరించి ఎత్తుకెళ్లిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై బాధితుడు పోలీసులను ఆశ్రయించగా, ఎస్సై నరేందర్ వివరాలను వెల్లడించారు.

**సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి:**
పోమాల్ గ్రామానికి చెందిన కొత్తొల్ల నరేష్ గౌడ్ వృత్తిరీత్యా వ్యవసాయం చేస్తూ పొలాలను పర్యవేక్షిస్తుంటారు. నందిగామ గ్రామానికి చెందిన వెంకటేష్‌కు చెందిన దేపల్లి శివారులోని సర్వే నంబర్ 117/1/1 వ్యవసాయ భూమిని బిక్కు నాయక్ లీజుకు తీసుకుని సాగు చేస్తున్నారు. ఈ పొలంలో నరేష్ గౌడ్ సూపర్‌వైజర్‌గా ఉంటూ వ్యవసాయ పనులను చూసుకుంటున్నారు.

ఈ క్రమంలో సెప్టెంబర్ 16వ తేదీ ఉదయం 10 గంటల సమయంలో నరేష్ గౌడ్ పొలానికి వెళ్లగా.. బోరు మోటార్ వద్ద నుంచి వాటర్ సంపు వరకు వేసిన విద్యుత్ కేబుల్ వైర్ కనిపించలేదు. చుట్టూ వెతికి చూడగా, గుర్తుతెలియని దొంగలు సుమారు 30 మీటర్ల పొడవైన కేబుల్ వైర్‌ను పదునైన వస్తువుతో కత్తిరించి అపహరించుకెళ్లినట్లు గుర్తించారు.

**రూ. 3,500 విలువైన వైర్ చోరీ..**
చోరీకి గురైన కేబుల్ వైర్ విలువ సుమారు రూ. 3,500 ఉంటుందని బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. వ్యవసాయోపకరణాలు, మోటార్ వైర్లను ఇలా టార్గెట్ చేసి చోరీ చేస్తుండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

**పోలీసుల దర్యాప్తు ముమ్మరం**
బాధితుడు నరేష్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నవాబుపేట పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై ఎస్సై నరేందర్ మాట్లాడుతూ.. దొంగలను త్వరలోనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పొలాల వద్ద రైతులు, సూపర్‌వైజర్లు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# విద్యార్థులు చదువులో పాటు క్రీడల్లో రాణించాలి : మేయర్ గుమ్మల

## అంతర్జాతీయ స్థాయిలో మహబూబ్‌నగర్‌కు మంచి పేరు తేవాలి...

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు..

## ఘనంగా సరస్వతీ విద్యాపీఠం క్రీడా సంబరాలు..

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 16 (వార్త వేదిక సూర్య):**




మహబూబ్‌నగర్ నగరంలోని శిశుమందిర్ పాఠశాలలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం--తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాంత స్థాయి ఖేల్ కూద్--2026" క్రీడా పోటీలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ అనుబంధంగా నిర్వహిస్తున్న ఈ క్రీడా మహోత్సవానికి మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు బండారి శాంతికుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితంలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం, క్రమశిక్షణ, క్రమబద్ధత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

బండారి శాంతికుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, పోటీతత్వ స్ఫూర్తి పెంపొందుతాయని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహబూబ్‌నగర్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ప్రాంత స్థాయి క్రీడా పోటీల్లో వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో శిశుమందిర్ పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఈ కార్యక్రమంలో పాలుట్ల యానయ్య గుప్త, ఎన్.పి. వెంకటేష్, దళకంటి శ్రీనివాసరావు, ఓబుగారి శ్రీనివాసులు, మద్ది అనంత్ రెడ్డి, లక్ష్మణ్ రాథోడ్, కుంటి ఎల్లప్ప, పుల్లా యుగంధర్ రెడ్డి, నిన్నెగంగాధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక రసాయనాలను అక్రమంగా దారి మళ్లించి విక్రయిస్తున్న ముఠాను పట్టుకున్న చిట్యాల పోలీసులు



## ఐదుగురు నిందితుల అరెస్ట్

**నల్లగొండ బ్యూరో, ఆగస్టు 16 (వార్తా వేదిక సూర్య )**
చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని వెలిమినేడు గ్రామ శివారులో గల రాజస్థాన్ ధాబా వెనుక భాగంలో పారిశ్రామిక రసాయనాలను (సాల్వెంట్లు, ఐసో ప్రొపైల్ ఆల్కహాల్, మిథనాల్ తదితర కెమికల్స్) అక్రమంగా ట్యాంకర్ల నుండి తీసి డ్రమ్ములలో నిల్వచేసి విక్రయిస్తున్న ముఠాను చిట్యాల పోలీసులు విశ్వసనీయ సమాచారంతో పట్టుకున్నారు. శనివారం వెలిమినేడు గ్రామ శివారులోని రాజస్థాన్ ధాబా వెనుక పార్కింగ్ స్థలంలో అనుమానాస్పదంగా నిలిపిన వాహనాలను తనిఖీ చేయగా, ట్యాంకర్ లారీలలో రవాణా చేయబడుతున్న పారిశ్రామిక రసాయనాలను గమ్యస్థానానికి పూర్తిగా చేర్చకుండా కొంత భాగాన్ని అక్రమంగా బయటకు తీసి ఇతరులకు విక్రయిస్తూ అక్రమ లాభార్జనకు పాల్పడుతున్నట్లు గుర్తించారు.

ప్రధాన నిందితుడు చాపల సత్యనారాయణ అలియాస్ సతీష్ తన సహచరులతో కలిసి జాతీయ రహదారి–65 పై ప్రయాణించే రసాయన ట్యాంకర్ డ్రైవర్లతో కుమ్మక్కై, ట్యాంకర్లలోని సాల్వెంట్లు,ఇతర పారిశ్రామిక రసాయనాలను తక్కువ ధరకు కొనుగోలు చేసేవాడు. అనంతరం వాటిని తన ఆధీనంలోని వాహనాలలో ఉన్న ప్లాస్టిక్ డ్రమ్ములలో నిల్వచేసి హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు తరలించి అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమ లాభాలు పొందుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.

అరెస్టైన వారిలో చాపల సత్యనారాయణ అలియాస్ సతీష్, నివాసం వెల్లంకి గ్రామం, రామన్నపేట మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా, బిపిన్ కుమార్ యాదవ్ ,ట్యాంకర్ డ్రైవర్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, నవీన్ కుమార్, ట్యాంకర్ డ్రైవర్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం. రాకేష్ ప్రసాద్,కూలీ, ఖాల్సా ధాబా, చిట్యాల మండలం. అమిత్ కుమార్, వయస్సు 36 సంవత్సరాలు, కూలీ, ఖాల్సా ధాబా, చిట్యాల మండలం ఉన్నారు. రెండు బొలెరో వాహనాలు, ఒక మినీ డి.సి.ఎం వాహనం, రెండు కెమికల్ ట్యాంకర్ లు,పారిశ్రామిక రసాయనాలతో నింపబడిన పలు ప్లాస్టిక్ డ్రమ్ములు.

రసాయనాలను తరలించడానికి ఉపయోగించిన పైపులు మరియు ఇతర పరికరాలు. ట్యాంకర్లకు సంబంధించిన ఇన్వాయిసులు, రవాణా పత్రాలు మరియు ఇతర సంబంధిత రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు రవాణా కోసం అప్పగించబడిన పారిశ్రామిక రసాయనాలను అక్రమంగా దారి మళ్లించి విక్రయించడం ద్వారా సంబంధిత పరిశ్రమలకు ఆర్థిక నష్టం కలిగించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి గౌరవ న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం వారిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించింది. ఈ అక్రమ రవాణా, విక్రయాల వెనుక మరికొంత మంది వ్యక్తుల ప్రమేయం ఉన్నదా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.

# ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి




## పల్లా దేవేందర్ రెడ్డి పిలుపు

**నల్లగొండ బ్యూరో, ఆగస్టు 16 (వార్తా వేదిక సూర్య )**
కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి పిలుపునిచ్చారు. నల్లగొండ లో జరిగిన ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం లో వారు పాల్గొని మాట్లాడుతూ..భారతదేశంలో 1920 అక్టోబర్ 31 ఆవిర్భవించిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి స్వాతంత్రానికి పూర్వమే కార్మిక చట్టం, ఫ్యాక్టరీల చట్టం, పారిశ్రామిక విధానాల చట్టం ,కనీస వేతన చట్టం, సాధించుకోవడం జరిగింది. బ్రిటిష్ వలసవాద సామ్రాజ్యవాదం నుండి విముక్తి చేయుటకు జరిగిన స్వాతంత్ర సంగ్రామంలో కార్మిక వర్గాన్ని సంఘటితము చేసి సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా స్వతంత్ర సాధనే ధ్యేయంగా విరోచిత పోరాటాలు చేసిన గొప్ప కార్మిక సంఘం ఏఐటీయూసీ ,నాడు సామ్రాజ్యం వాద పెట్టుబడిదారుల చేతుల్లో నలిగిపోయిన కార్మిక వర్గానికి దిక్సూచిగా నిలిచిన అనేక ఉద్యమాల ద్వారా కార్మిక చట్టాలను హక్కులను సాధించిన ఏకైక సంఘం ఏఐటీయూసీ. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాల అవుతున్న నేటికీ రాష్ట్రంలో అవుట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికుల ,జీవితాలు మారలేదు కనీస వేతనం లేక పిఎఫ్, ఈఎస్ఐ,అమలు నోచుకోక శ్రమదోపిడికి గురవుతున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడంలో ప్రభుత్వం విఫలమైంది. కార్మికుల కోసం నిరంతరం పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న ముఖ్యమైన 44 కార్మిక చట్టాలను కేంద్రంలోనీ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 4 కోడ్లుగా కుదించి కార్పొరేట్ సంస్థలకు, గుత్త పెట్టుబడిదారులకు అనుగుణంగా కార్మికులకు నష్టం కలిగించే విధంగా మార్పులు తెస్తుందనీ ఆయన మండిపడ్డారు. సెప్టెంబర్ 6,7,8 తేదీల్లో కరీంనగర్ లో జరిగే ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభలకు జిల్లా నుంచి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే ఎస్ రెడ్డి,నూనె వెంకటేశ్వర్లు, దోటి వెంకన్న, ఎండి జానీ బరిగల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ






# విజయవంతమైన తైక్వాండో బెల్ట్ గ్రీడింగ్ టెస్ట్

## విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించాలి - జిల్లా క్రీడల అధికారి సీతారాములు నాయక్

**నాగర్ కర్నూల్ ఆగస్టు 16 వార్త వేదిక సూర్య ) :**
నాగర్ కర్నూల్ జిల్లా గ్రౌండ్ లో తైక్వాండో విద్యార్థులకు బెల్ట్ గ్రీటింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. విద్యార్థులు బెల్ట్ గ్రీటింగ్ టెస్టులో పంచెస్, కిక్స్, బ్లాక్స్, స్టాండ్స్, వివిధ విభాగంలో ప్రతిభ కనబరిచి సర్టిఫికెట్స్ బెల్టులు సాధించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యువజనల క్రీడల శాఖ అధికారి(డివైఎస్ఓ సీతారాములు నాయక్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు చాలా అవసరం అన్నారు తైక్వాండో నేర్చుకోవడం వల్ల సెల్ఫ్ డిఫెన్స్ , తను తాను రక్షించుకోవడం , విద్యార్థులకు జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో రాణించడం వల్ల స్పోర్ట్స్ కోటలో విద్యార్థులకు రెండు శాతం జాబులు వచ్చే అవకాశాలు ఉంటాయి అన్నారు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ డాక్టర్ తెప్ప శ్రీను, జనరల్ సెక్రెటరీ రవికుమార్, ట్రెజరర్ మాస్టర్ స్వాతి , విగ్నేష్, మణికంఠ, సిరిన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం పొందిన డాక్టర్ లయన్స్ తెప్ప శ్రీనివాస్‌కు ఘన సన్మానం

**నాగర్ కర్నూల్ ఆగస్టు 16 ( వార్త వేదిక సూర్య ) :**



నాగర్‌కర్నూల్ జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఆదివారం తెప్ప శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించిన నాయకులు సేవా ఫౌండేషన్ ద్వారా ఎన్నో ఏళ్లుగా నిరంతర సామాజిక సేవా కార్యక్రమాలు పేదలు, వృద్ధులు, వికలాంగులకు అండగా నిలుస్తున్న తెప్ప శ్రీనివాస్ పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుపేదలకు భోజన సదుపాయంవృద్ధులకు వస్త్రాలు అందిస్తూ మానవతా దృక్పథం చాటుకుంటున్న విద్యార్థుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పేద విద్యార్థులకు తైక్వాండో, కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్‌లో ఉచిత శిక్షణ ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను గుర్తించి శిక్షణ, ప్రోత్సాహం శిక్షణ పొందిన పలువురు విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక మరియు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ధైర్యం పెంపొందించేందుకు లయన్స్ క్లబ్ ద్వారా రక్తదానం, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రోత్సాహం తెప్ప శ్రీనివాస్ సేవలను గుర్తించిన గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ రెండుసార్లు గుర్తింపు సామాజిక సేవతో పాటు విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహించడం అభినందనీయమని వక్తల ప్రశంస

జిల్లా ముదిరాజ్ సమాజానికి ముద్దుబిడ్డగా తెప్ప శ్రీనివాస్ సేవలు ఆదర్శనీయమని నాయకుల అభినందనలు

సేవా కార్యక్రమాలకు గుర్తింపు లభించడం మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని తెప్ప శ్రీనివాస్ వెల్లడి భవిష్యత్తులోనూ పేదలు, విద్యార్థులు, వృద్ధులు, వికలాంగులకు సేవలు కొనసాగిస్తానని హామీ

తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు తెప్ప తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తెప్ప రుద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు తవిటి నిరంజన్,డీఎఫ్‌సీఎస్ జిల్లా ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ వాకిటి ఆంజనేయులు, డైరెక్టర్ తెప్ప బాబు అభినందనలు

యాదయ్య, యానామోని తిరుపతయ్య, రాజేందర్ రాజు రాము తదితరుల ఆధ్వర్యంలో ఘన సన్మానం

కార్యక్రమంలో పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు, ప్రతినిధులు పాల్గొని తెప్ప శ్రీనివాస్‌ను అభినందించారు

# ఫోటోగ్రఫీ పోటీల్లో కంది భజరంగ్ ప్రసాద్‌కు ద్వితీయ బహుమతి

## జాతీయ, రాష్ట్ర స్థాయిలో 82 అవార్డులతో అరుదైన గుర్తింపు

**నల్లగొండ బ్యూరో, ఆగస్టు 16 (వార్తా వేదిక సూర్య )**
ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీలలో నల్లగొండ జిల్లా సాక్షి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కంది భజరంగ్ ప్రసాద్ ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఆయన ప్రతిభకు గుర్తింపుగా ద్వితీయ బహుమతితో పాటు నగదు పురస్కారాన్ని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అందజేయనున్నట్లు తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు ఏ. గంగాధర్, ప్రధాన కార్యదర్శి కే.ఎన్. హరి ఒక ప్రకటనలో తెలిపారు.ఫోటో జర్నలిజం రంగంలో కంది భజరంగ్ ప్రసాద్ అందిస్తున్న సేవలు, ఆయన తీసిన ఛాయాచిత్రాల్లోని సామాజిక స్పృహ, సృజనాత్మకత, సమకాలీన అంశాలను కళ్లకు కట్టినట్లు ఆవిష్కరించే నైపుణ్యానికి ఈ అవార్డు మరోసారి నిదర్శనంగా నిలిచింది. వార్తా సంఘటనలను కేవలం చిత్రాలుగా కాకుండా, వాటి వెనుక ఉన్న భావాన్ని, సమస్యను, ప్రజల జీవన పరిస్థితులను ప్రతిబింబించేలా ఆయన



ఛాయాచిత్రాలు ఉండటం విశేషం.

**82 అవార్డులతో అరుదైన ఘనత**
కంది భజరంగ్ ప్రసాద్ ఇప్పటికే ఫోటో జర్నలిజం రంగంలో తనదైన ముద్ర వేసుకున్నారు. ఇప్పటివరకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో మొత్తం 82 అవార్డులు సాధించడం విశేషం. వివిధ సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, ప్రజా సమస్యలకు సంబంధించిన సంఘటనలను తన కెమెరాలో బంధిస్తూ ఎన్నో సందర్భాల్లో ప్రశంసలు, పురస్కారాలు అందుకున్నారు.

ఒక ఫోటోలో ఒక సంఘటనను మాత్రమే కాకుండా, ఆ సంఘటనకు సంబంధించిన పూర్తి భావోద్వేగాన్ని ప్రేక్షకులకు అందించడమే మంచి ఫోటో జర్నలిజం లక్ష్యమని నిరూపిస్తూ కంది భజరంగ్ ప్రసాద్ అనేక ఛాయాచిత్రాలను అందించారు. ఆయన సాధించిన 82 అవార్డులు ఫోటోగ్రఫీ పట్ల ఆయనకున్న అంకితభావానికి, వృత్తి నైపుణ్యానికి నిదర్శనంగా పలువురు పేర్కొన్నారు.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించడంతో కంది భజరంగ్ ప్రసాద్‌కు జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అభినందనలు తెలిపారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో 82 అవార్డులు సాధిస్తూ నల్లగొండ జిల్లాకు, ఫోటో జర్నలిజం రంగానికి గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా లభిస్తున్న ఈ పురస్కారం తన ఫోటో జర్నలిజం ప్రయాణంలో మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని, భవిష్యత్‌లో మరింత నాణ్యమైన, సామాజిక స్పృహ కలిగిన ఛాయాచిత్రాలను అందించేందుకు ఇది స్ఫూర్తినిస్తుందని కంది భజరంగ్ ప్రసాద్ తెలిపారు.



## నాగర్‌కర్నూల్



### రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన బాలుకు సన్మానం

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 16 (వార్త వేదిక సూర్య):
మెదక్ జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జడ్చర్ల పట్టణానికి చెందిన బాలు ప్రథమ బహుమతి సాధించాడు. ఈ సందర్భంగా జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ కళాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని బాలును అభినందించారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించిన బాలును మాజీ మంత్రి శాలువాతో ఘనంగా సన్మానించారు. క్రీడల్లో ప్రతిభ చూపుతూ జడ్చర్లకు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమని లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. బాలు క్రీడా రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులోనూ బాలుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులకు సరైన ప్రోత్సాహం అందితే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందని అన్నారు.

### అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన చించోడ్ అభిమన్యు రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 16 (వార్త వేదిక సూర్య):



రాజాపూర్ మండలం బీబీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని సేవ్య నాయక్ తండాకు చెందిన పాత్లవత్ సక్రు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు.

మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన అభిమన్యు రెడ్డి.. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా అభిమన్యు రెడ్డి మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలకు తనవంతు సహాయ సహకారాలు అందించడం బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బాబీ రాథోడ్, మాజీ డిప్యూటీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, గోపాల్ నాయక్, గోవిందు నాయక్, పాండు నాయక్, భాస్కర్ నాయక్‌తో పాటు గ్రామస్తులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బాదేపల్లి పిఏసిఎస్ పాలకవర్గాన్ని యథాతథంగా కొనసాగించాలి..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 16 (వార్త వేదిక సూర్య):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పి ఏ సి ఎస్ ) చైర్మన్లను నామినేట్ చేసే ప్రక్రియ చేపడుతున్న నేపథ్యంలో బాదేపల్లి పి ఏ సి ఎస్ ప్రస్తుత పాలకవర్గాన్ని యథాతథంగా కొనసాగించాలని కోరుతూ పాలకవర్గ సభ్యులు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించిన పాలకవర్గ సభ్యులు.. ప్రస్తుతం కొనసాగుతున్న పాలకవర్గాన్నే కొనసాగించేలా ప్రభుత్వ దృష్టికి తమ విజ్ఞప్తిని తీసుకెళ్లాలని కోరారు. పి ఏ సి ఎస్ ద్వారా రైతులకు అందుతున్న సేవలు నిరంతరాయంగా కొనసాగేందుకు ప్రస్తుత పాలకవర్గాన్ని కొనసాగించడం అవసరమని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

పాలకవర్గ సభ్యుల వినతిని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సానుకూలంగా విన్నారని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బాదేపల్లి పి ఏ సి ఎస్ చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్, వైస్ చైర్మన్ బి. సుధాకర్ రెడ్డి, డైరెక్టర్లు ధీపతి మంగమ్మ, లక్ష్మమ్మ, అంజిబాబు, హాతీరాం నాయక్, ఎనుముల రామకృష్ణారెడ్డి, అల్లాపురం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర నియోజకవర్గంలో రూ.44 కోట్లతో

# ఏటీసీకి శంకుస్థాపన



మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 16 (వార్త వేదిక సూర్య):
దేవరకద్ర నియోజకవర్గానికి మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు మంజూరైంది. చిన్నచింతకుంట మండలంలోని లాల్‌కోట--నెల్లికొండి గ్రామాల మధ్య ఎర్రగట్టు (పల్లమరి) వద్ద రూ.44 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ ) నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన జరిగింది.

లేబర్, ఎంప్లాయ్‌మెంట్, ట్రైనింగ్ అండ్ ఫ్యాక్టరీస్, మైనింగ్ అండ్ జువాలజీ శాఖల మంత్రి వివేక్ వెంకటస్వామి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంర్ )తో కలిసి ఏటీసీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా స్థానిక యువతకు నూతన సాంకేతిక రంగాల్లో శిక్షణ, ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందన్నారు.



దేవరకద్ర నియోజకవర్గంలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో ఏటీసీ కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## 99వ వారం విజయవంతంగా కొనసాగిన

# ఉచిత భోజన కార్యక్రమం




మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 16 (వార్త వేదిక సూర్య):
నవాబుపేట మండల కేంద్రంలో జేకే కుటుంబ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత భోజన కార్యక్రమం 99వ వారానికి చేరుకుని విజయవంతంగా కొనసాగింది. ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమంలో భాగంగా, మండల కేంద్రానికి సంత (అంగడి) కోసం చుట్టుపక్కల గ్రామాలు, తండాల నుంచి వచ్చే ప్రజలకు ఉచితంగా భోజనం అందిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం సుమారు 70 గ్రామాలు, తండాల నుంచి నవాబుపేటకు వచ్చిన ప్రజలకు ఉచిత భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. నిరంతరంగా 99 వారాలుగా ఉచిత భోజన కార్యక్రమాన్ని కొనసాగించడం పట్ల పలువురు ట్రస్టు నిర్వాహకులను అభినందించారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని జేకే కుటుంబ ట్రస్టు చైర్మన్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మండల ఏ .యం .సి చైర్మన్ వి. నరసింహ చారి తెలిపారు. త్వరలోనే ఈ సేవా కార్యక్రమం 100వ వారంలోకి అడుగుపెట్టనున్న నేపథ్యంలో మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపెంగ నూనె..

## స్మార్ట్ రేషన్ కార్డులపై దాసోజు శ్రవణ్ ధ్వజం



హైదరాబాద్, ఆగస్టు 16 ( వార్తా వేదిక సూర్య )
రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫొటోలు ముద్రించేందుకు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఆరోపించారు. ఇప్పటికే ఉన్న ఈ-రేషన్ కార్డులను రద్దు చేసి, కొత్తగా 1.05 కోట్ల లామినేటెడ్ కార్డుల ముద్రణ, లామినేషన్, రవాణా తదితరాల కోసం సుమారు రూ.100 కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు.

ఆగస్టు 15న సంగారెడ్డితోపాటు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ప్రారంభమైన కొత్త రేషన్ కార్డుల పంపిణీపై ఆయన స్పందించారు. "మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపెంగ నూనె" అన్న చందంగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ఉందని వ్యాఖ్యానించారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడానికి, ఉద్యోగుల పెన్షన్లు, గ్రాట్యుటీ బకాయిలు ఇవ్వడానికి నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం.. సొంత ప్రచారం కోసం వంద కోట్ల రూపాయలు ఖర్చు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.

క్లౌడ్ సర్వర్లు, ప్రత్యేక వెబ్‌సైట్లు, ప్రింటింగ్, లామినేషన్, 33 జిల్లాలకు కార్డుల రవాణా పేరుతో ఒక్కో కార్డుకు దాదాపు రూ.100 చొప్పున ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్నారని దాసోజు శ్రవణ్ ఆరోపించారు. పేదల ఆకలి తీర్చే రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం సొంత రాజకీయ ప్రచార కరపత్రాలుగా మార్చుకుందని విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అధికారులు భూముల పట్టా పుస్తకాలు, రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి ఫొటో పెట్టాలని సూచించినప్పుడు 'ప్రజాధనంతో మన ఫొటోలు వద్దు' అని తిరస్కరించారని గుర్తుచేశారు.

2021లో కొవిడ్ టీకా సర్టిఫికెట్లపై ప్రధాని మోదీ ఫొటో ముద్రించినప్పుడు కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారని శ్రవణ్ అన్నారు. మోదీ ఫొటోను వ్యక్తిగత ప్రచార సాధనంగా మార్చారని అప్పట్లో విమర్శించిన కాంగ్రెస్.. ఇప్పుడు తెలంగాణలో రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫొటోలను రేషన్ కార్డులపై ముద్రించడం ద్వంద్వ నీతి కాదా? అని ప్రశ్నించారు. రేషన్ కార్డు జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం ప్రజల హక్కు అని, అది ముఖ్యమంత్రి లేదా మంత్రి తమ సొంత డబ్బుతో ఇస్తున్న దానధర్మం కాదని స్పష్టం చేశారు.

2016 నాటి స్టేట్ ఆఫ్ కర్ణాటక వర్సెస్ కామన్ కాజ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వం ఉల్లంఘిస్తోందని శ్రవణ్ ఆరోపించారు. ప్రభుత్వ ప్రకటనల్లో సిట్టింగ్ ముఖ్యమంత్రి ఫొటోకు మాత్రమే పరిమిత మినహాయింపు ఉందని, కేబినెట్ మంత్రి ఫొటో పెట్టేందుకు అవకాశం లేదని పేర్కొన్నారు. అయినప్పటికీ పౌరసరఫరాల శాఖ మంత్రి ఫొటోను రేషన్ కార్డులపై ముద్రించడం పచ్చి రాజ్యాంగ ఉల్లంఘన అని అన్నారు.

రాబోయే రోజుల్లో స్థానిక సంస్థలు లేదా జీహెచ్ఎంసీ ఎన్నికల కోడ్ వస్తే ఈ కార్డుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఫొటోలు తొలగించాల్సి వస్తే మళ్లీ ముద్రణ కోసం మరో రూ.100 కోట్లు ఖర్చు చేస్తారా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు.



# కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌పై బీఆర్ఎస్ పోరుబాట

హైదరాబాద్, ఆగస్టు 16 ( వార్తా వేదిక సూర్య )

పేదింటి ఆడబిడ్డలకు ఆర్థిక భరోసాగా నిలిచిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. హైకోర్టు తీర్పును సాకుగా చూపుతూ పథకాలను పూర్తిగా ఎత్తివేసే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఈ నిర్ణయాన్ని అడ్డుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నిరసనలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర జనరల్ బాడీ సభ్యులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కేటీఆర్ మాట్లాడారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కేవలం సంక్షేమ పథకాలు కాదని, తెలంగాణ పేద కుటుంబాల ఆడబిడ్డల ఆత్మగౌరవం, భవిష్యత్తుతో ముడిపడిన కార్యక్రమాలని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం పేద కుటుంబాల్లో ఆడబిడ్డ వివాహం ఆర్థిక భారంగా మారిన పరిస్థితిని గుర్తించిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 అక్టోబర్ 2న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రారంభించారని కేటీఆర్ గుర్తుచేశారు. తొలుత రూ.51 వేలుగా ఉన్న ఆర్థిక సహాయాన్ని దశలవారీగా రూ.75,116కు, అనంతరం రూ.1,00,116కు పెంచారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు రూ.13 వేల కోట్ల మేర ఆర్థిక సహాయం అందించామని పేర్కొన్నారు.

కోవిడ్ వంటి తీవ్రమైన ఆర్థిక సంక్షోభ సమయంలోనూ కల్యాణలక్ష్మి ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచిందని కేటీఆర్ అన్నారు. అయితే అధికారంలోకి రాకముందు కల్యాణలక్ష్మితో పాటు ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాన్ని బలోపేతం చేయాల్సింది పోయి రద్దు చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

ఎన్నికల హామీ మేరకు తులం బంగారం ఇవ్వాలని పేద కుటుంబాలు ప్రశ్నిస్తున్నందునే ఆ ప్రశ్న నుంచి తప్పించుకునేందుకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌ను పూర్తిగా ఎత్తివేసే కుట్ర జరుగుతోందని కేటీఆర్ విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కల్యాణలక్ష్మి లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. పెళ్లిళ్లు జరిగి చాలా కాలం గడిచినా కొందరికి పిల్లలు పుట్టినప్పటికీ తమకు రావాల్సిన ఆర్థిక సహాయం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అర్హులైన దరఖాస్తులన్నింటినీ వెంటనే పరిష్కరించి ఆర్థిక సహాయాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కల్యాణలక్ష్మి అంశం హైకోర్టు పరిధిలో ఉన్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై కేటీఆర్ తీవ్రంగా ప్రశ్నలు సంధించారు. నాలుగుసార్లు గడువు ఇచ్చినా ప్రభుత్వం హైకోర్టులో కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని ప్రశ్నించారు. పేదింటి ఆడబిడ్డల ప్రయోజనాలకు సంబంధించిన కీలకమైన అంశంలో ప్రభుత్వం సరైన వాదనలు ఎందుకు వినిపించలేదని నిలదీశారు.

ముఖ్యమంత్రి, మంత్రులకు సంబంధించిన ఇతర వివాదాల్లో ప్రైవేటు న్యాయవాదులకు భారీ మొత్తాలు చెల్లించి న్యాయపోరాటం చేసే ప్రభుత్వం, పేద ఆడబిడ్డల సంక్షేమ పథకాన్ని కాపాడుకునే విషయంలో ఎందుకు కౌంటర్ దాఖలు చేయలేదని కేటీఆర్ ప్రశ్నించారు.

హైకోర్టు తీర్పును ఇప్పుడు సాకుగా చూపుతూ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పూర్తిగా నిలిపివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా నిలిపివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు పేద ఆడబిడ్డలకు అండగా ఉన్న ఈ పథకాలపై కూడా దృష్టి పెట్టిందని విమర్శించారు.

'ఆడబిడ్డ భారం కాదు.. భరోసా' అనే భావనకు కేసీఆర్ ప్రభుత్వం రూపకల్పన చేసిందని కేటీఆర్ అన్నారు. పేద కుటుంబాల ఆడబిడ్డలకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి వివాహ సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించిందని పేర్కొన్నారు. ఈ పథకాలను రద్దు చేస్తే తెలంగాణ ఆడబిడ్డలు, వారి కుటుంబాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాయని హెచ్చరించారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించడంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన తులం బంగారం హామీని కూడా అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పేదింటి ఆడబిడ్డల తరఫున బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

ఈ అంశంపై రేపు రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీలు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుని నిరసనలను విజయవంతం చేయాలని సూచించారు.

ప్రతి గ్రామం, ప్రతి వార్డులో కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని కేటీఆర్ కోరారు. కల్యాణలక్ష్మి ఏమైంది, షాదీ ముబారక్ ఏమైంది, ఎన్నికల్లో హామీ ఇచ్చిన తులం బంగారం ఎప్పుడు ఇస్తారంటూ కాంగ్రెస్ నేతలను ప్రజలు ప్రశ్నించేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పేదింటి ఆడబిడ్డల కోసం అమలైన సంక్షేమ పథకాలను కాపాడటంతో పాటు కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు పోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ తెలిపారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 89
సోమవారం 17 ఆగస్టు 2026



## నేలను తవ్వుతుండగా రూ.98 కోట్ల నిధి.. 18 ఏళ్ల కుర్రాడికి షాక్

**బెల్జియం:** బెల్జియంకు చెందిన ఓ 18 ఏళ్ల కుర్రాడికి ఇటీవల ఊహించని అనుభవం ఎదురైంది. మురుగు నీటిపైపు లైన్ ఏర్పాటు కోసం నేలను తవ్వుతుండగా రూ.98 కోట్ల విలువైన బంగారు బిస్కెట్స్, నాణేలు బయటపడ్డాయి. బ్రసెల్స్‌కు 18 మేళ్ల దూరంలోని డెండెర్‌మోండే అనే ప్రాంతంలోగల ఓ స్వచ్ఛంద సంస్థకు చెందిన ప్రాంగణంలో వెలుగు చూసింది.

స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మురుగు నీటి పైపు లైన్ ఏర్పాటు చేసేందుకు కొందరు వర్కర్లు అక్కడ భూమిని తవ్వుతున్నారు. వారితో పనిచేస్తున్న ఓ 18 ఏళ్ల కుర్రాడికి మొదట కొన్ని నాణేలు కనిపించాయి. మొదట అవి యూరో కరెన్సీనేమో అని యువకుడు అనుకున్నాడు. నేలను మరింత తవ్వగా మరిన్ని నాణేలు, బంగారు బిస్కెట్లు బయటపడటంతో ఒక్కసారిగా షాకైపోయాడు. 'ఆ నాణేలు, బిస్కెట్లను చూడగానే ఆశ్చర్యపోయాము. అస్సలు నమ్మశక్యం కాలేదు. అసలు అక్కడ బంగారం దొరుకుతుందని ఎవ్వరమూ ఊహించలేదు' అని యువకుడు చెప్పాడు. విషయం తెలియగానే పట్టరాని ఆశ్చర్యం వేసిందని ఆ వర్కర్ల సూపర్‌వైజర్ తెలిపారు. '33 ఏళ్లుగా నిర్మాణ రంగంలో ఉన్నా. కానీ ఇలాంటిది చూడటం ఇదే తొలిసారి' అని అన్నారు.

విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఇంతటి బంగారం ఎవరిదో? ఎందురు దాచారో? తెలుసుకునేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. బంగారం లభించిన భవనం ఓ ఛారిటీ సంస్థదని అధికారులు తెలిపారు. ఆర్థిక కష్టాల్లో కూరుకుపోయిన వారికి ఈ సంస్థ సాయం అందిస్తుంటుంది. భవన ప్రాంగణంలో నాణేలు బయటపడిన నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. గుప్త నిధులపై ఆశతో భవనం ప్రాంగణంలోకి చొరబడే ప్రయత్నం చేయొద్దని ప్రజలను హెచ్చరించారు.

## డిపో నుంచి కొత్త ఆర్టీసీ బస్సు చోరీ..



**ముంబై:** ఆర్టీసీకి చెందిన కొత్త బస్సు డిపో నుంచి చోరీ అయ్యింది. దొంగలు దర్జాగా దానిని డ్రైవ్ చేసుకుని తీసుకెళ్లారు. కొంతదూరం ప్రయాణించిన తర్వాత టైర్ పంక్చర్ కావడంతో ఆ బస్సును వదిలేసి వెళ్లిపోయారు. ( చీవష =ుజ దీబం క్శీశ్రీవఅ) ఈ సమాచారం తెలుసుకున్న ఆర్టీసీ అధికారులు షాక్ అయ్యారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేస్తున్నారు. మహారాష్ట్రలోని జల్గావ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మహారాష్ట్ర స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (ఎంఎస్ఆర్టీసీ)కు చెందిన కొత్త బస్సును జమ్నేర్ ఎస్టీ డిపోలో నిలిపి ఉంచారు.

కాగా, సోమవారం అర్ధరాత్రి వేళ కొందరు వ్యక్తులు ఆ డిపోలోకి చొరబడ్డారు. పార్క్ చేసిన కొత్త ఆర్టీసీ బస్సును చోరీ చేశారు. దానిని నడుపుతూ డిపో నుంచి బయటకు తీసుకెళ్లారు. అయితే కొంతదూరం ప్రయాణించిన తర్వాత ఆ కొత్త బస్సు టైర్ పంక్చర్ అయ్యింది. ఈ నేపథ్యంలో దొంగలు ఒక గ్రామం వద్ద బస్సును వదిలేసి వెళ్లిపోయారు.

మరోవైపు డిపో నుంచి కొత్త బస్సు మాయమైనట్లు తెలుసుకుని ఆర్టీసీ అధికారులు షాక్ అయ్యారు. సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించగా కొందరు వ్యక్తులు ఆ బస్సును చోరీ చేయడాన్ని గమనించారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఆ బస్ డిపో నుంచి కొత్త ఆర్టీసీ బస్సు చోరీ కావడంతో అక్కడి భద్రతా లోపాలపై విమర్శలు వెల్లువెత్తాయి. దొంగలు ఆ డిపో నుంచి కొత్త బస్సును ఎలా బయటకు తీసుకెళ్లగలిగారు, వారిని ఎవరూ ఎందుకు అడ్డుకోలేదు అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆర్టీసీ అధికారులు దీనిపై అంతర్గత విచారణ జరుపుతున్నారు. కాగా, డిపో నుంచి కొత్త బస్సు చోరీకి సంబంధించిన సీసీటీవీ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## నీట్ పీజీ అభ్యర్థులకు తప్పుగా సెంటర్ వివరాలు.. కారణం అదేనన్న NBEMS

**హైదరాబాద్, ఆగస్టు 16:( వార్తా వేదిక సూర్య )**

ప్రవేశ పరీక్షకు హాజరయ్యే కొందరు అభ్యర్థులకు సెంటర్ వివరాలు తప్పుగా వెళ్లాయి. సాంకేతిక సమస్య కారణంగానే ఈ పొరపాటు జరిగినట్లు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ బుధవారం స్పష్టంచేసింది. సరైన సెంటర్ వివరాలతో అభ్యర్థులకు మళ్లీ ఎస్ఎంఎస్, ఈ మెయిళ్లు పంపినట్లు పేర్కొన్నది. అభ్యర్థులకు కేటాయించిన పరీక్ష సెంటర్లను ఎన్‌బీఈఎంఎస్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు బోర్డు తెలిపింది. గతంలో వచ్చిన ఎస్ఎంఎస్‌ను పరిగణనలోకి తీసుకోకుండా అధికారిక పోర్టర్‌లో వివరాలను సరిచూసుకోవాలని స్పష్టం చేసింది. నకిలీ వెబ్‌సైట్లు, తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని సూచించింది. వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 30న పరీక్ష నిర్వహించనున్నారు. నీట్ పీజీ -- 2026 దరఖాస్తుల్లో ఫొటో, సంతకం, వేలి ముద్ర నిబంధనలకు అనుగుణంగాలేని అభ్యర్థులకు ఎన్‌బీఈఎంఎస్ చివరి అవకాశం ఇచ్చింది. ఆగస్టు 15 రాత్రి 11.55 గంటల వరకు ఎడిట్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపింది. ఈ గడువులోగా తప్పులను సరిచేయకపోతే దరఖాస్తును తిరస్కరించే అవకాశం ఉందని బోర్డు స్పష్టంచేసింది. అభ్యర్థులు ఎన్‌బీఈఎంఎస్ అధికారిక వెబ్‌సైట్‌లో తమ వివరాలతో లాగిన్ అయి.. అప్‌లోడ్ చేసిన ఫొటో, సంతకం, బొటనవేలి ముద్ర ఆమోదం పొందాయో లేదో చూసుకోవాలని పేర్కొన్నది.

# సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించాలి




**హైదరాబాద్, ఆగస్టు 16:( వార్తా వేదిక సూర్య )**

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో దేశ సమగ్రత, ఐక్యత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. భిన్నత్వంలో ఏకత్వానికి భారతదేశం ప్రతీకగా నిలుస్తోందని, దేశంలోని భిన్న భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలు, కళారూపాలే భారతీయ ప్రత్యేకతకు నిదర్శనమని అన్నారు.

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన 'సాంస్కృతిక సంబరాలు--2026 (హైదరాబాద్ జిందాబాద్)' కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై ప్రసంగించారు.

తెలంగాణకు గొప్ప చరిత్ర, ఘనమైన వారసత్వం, సుసంపన్నమైన సంస్కృతి ఉందని మంత్రి పేర్కొన్నారు. బతుకమ్మ, బోనాలు, సమ్మక్క--సారలమ్మ జాతర వంటి పండుగలు తెలంగాణ ప్రజల జీవన విధానంలో అంతర్భాగంగా ఉన్నాయని తెలిపారు. పేరిణి శివతాండవం, ఒగ్గుడోలు, గుస్సాడి, చిందు యక్షగానం వంటి జానపద కళారూపాలు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటుతున్నాయని అన్నారు.

సాంస్కృతిక వారసత్వాన్ని కేవలం గత వైభవంగా భావించకుండా భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని జూపల్లి అన్నారు. కళాకారులకు తగిన ప్రోత్సాహం అందించడంతో పాటు యువతలో కళలు, సంస్కృతి, సంప్రదాయాలపై ఆసక్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

హైదరాబాద్‌కు ప్రత్యేకమైన సమ్మిళిత సంస్కృతి ఉందని మంత్రి తెలిపారు. వివిధ భాషలు, మతాలు, ప్రాంతాలకు చెందిన ప్రజలు తరతరాలుగా కలిసి జీవిస్తున్న నగరంగా హైదరాబాద్ ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. చార్మినార్, గోల్కొండ కోట, కుతుబ్‌షాహీ సమాధులు నగర చారిత్రక వైభవానికి ప్రతీకలని పేర్కొన్నారు. హైదరాబాద్ కళలు, సాహిత్యం, సంగీతం, వంటకాలు, పండుగలు, వారసత్వ సంపద నగరానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయని అన్నారు.

సమాజంలో పెరుగుతున్న సామాజిక రుగ్మతలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కార్పొరేట్ విద్య, వైద్యం ప్రభావం, సామాజిక అనుకరణ పేరుతో పెరుగుతున్న హంగులు, ఆర్భాటాలు, యువతలో వ్యసనాలు, మాదకద్రవ్యాల వినియోగం, నేరాల వంటి అంశాలపై సామాజిక చైతన్యం పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలు కేవలం వినోదానికి పరిమితం కాకుండా సమాజంలో చైతన్యం, బాధ్యత, విలువలను పెంపొందించేలా ఉండాలని ఆకాంక్షించారు. సామాజిక సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలకు కళలు, సాహిత్యం, మీడియా, సాంస్కృతిక సంస్థలు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

ఇలాంటి సాంస్కృతిక ఉత్సవాలు కళాకారులకు మంచి వేదిక కల్పించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రజలకు మరింత చేరువ చేస్తాయని మంత్రి అన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన హైదరాబాద్ జిందాబాద్ సిటిజన్స్ ఫోరంను అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు, సాంస్కృతిక సంస్థలు, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జులకంటి రంగారెడ్డి, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. ఏనుగు నరసింహారెడ్డి, జాతీయ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ, టీజీఎస్ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ జి.ఆర్. కిరణ్‌రెడ్డి, సోషల్ ఇంజనీర్ చించులి రాజీవ్‌కుమార్, పర్యావరణవేత్త డా. జయసూర్య, కళాకారులు, సాహితీవేత్తలు, సాంస్కృతిక రంగ ప్రముఖులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ఘోర ప్రమాదం..



### కాలువలోకి దూసుకెళ్లిన కారు, ముగ్గురు మృతి, మరో ఇద్దరు గల్లంతు

**అమరావతి :** ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లా ఇరగవరం మండలం ఐతంపూడిలాకుల వద్ద విషాదం చోటు చేసుకుంది. ఓగిడి నుంచి తూర్పుగోదావరి జిల్లాలోని పెరవలిలో పెళ్లికి వెళ్లి వస్తుండగా నరసాపురం ప్రమాదవశాత్తు కారు కాల్వలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఐదుగురు ఇంజినీరింగ్ విద్యార్థులు గల్లంతయ్యారు.

వీరిలో లక్ష్మీభాను (18), నాగిరెడ్డి (18), వీరమల్కులసాయి (19) మృతదేహాలు లభ్యం కాగా మరో ఇద్దరు రాజారాం ( 17 ) , సాయిసూర్య(19) గల్లంతయ్యారు. వీరి కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టారు. ఈ ప్రమాదం నుంచి ఒక యువకుడు సురక్షితంగా బయటపడ్డాడు. ఘటనపై ఏపీ మంత్రులు కొలుసు పార్థసారథి, గొట్టిపాటి రవికుమార్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గల్లంతైన ఇద్దరి కోసం గాలింపు ముమ్మరం చేయాలని జిల్లా పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు.

మరో ఘటనలో ఇద్దరు ..

పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండలం వేండ్ర కాలువలో ఈతకు దిగి మరో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి చెందారు. మృతులు భీమవరం, పార్వతీపురం మండల వాసులుగా పోలీసులు గుర్తించారు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరు విద్యార్థులు సురక్షితంగా బయటపడ్డారు.

# మటన్ షాపులోకి ప్రవేశించిన భారీ కొండచిలువ



**లక్నో:** భారీ కొండచిలువ ఒక మటన్ షాపులోకి ప్రవేశించింది. అక్కడ ఉన్న మేకల్లో ఒక దానిని తినేందుకు ప్రయత్నించింది. ఇంతలో ఒక తాగుబోతు అక్కడకు చేరుకున్నాడు. ఆ కొండచిలువను పట్టుకుని విన్యాసాలు చేశాడు. ఇది చూసి స్థానికులు ఆందోళన చెందారు. ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకిలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం రాత్రి వేళ ఒక మాంసం దుకాణంలోకి 15 అడుగుల పొడవైన కొండచిలువ ప్రవేశించింది. అక్కడ ఉన్న మేకల్లో ఒక దానిని మింగేందుకు ప్రయత్నించింది. ఆ మటన్ షాపు యజమాని దానిని గమనించాడు.

కాగా, ఇంతలో బాగా మద్యం సేవించిన సురేష్ అనే వ్యక్తి అక్కడకు చేరుకున్నాడు. ఏమాత్రం భయం లేకుండా ఆ భారీ కొండచిలువను చేతులతో పట్టుకున్నాడు. విడిపించుకునే ప్రయత్నంలో అతడి చేతిని అది చుట్టుకున్నది. తప్పించుకునే ప్రయత్నంలో సురేష్ చేతిని సుమారు రెండుసార్లు కొరికింది. అయితే కొండచిలువలకు విషం ఉండకపోవడంతో అతడికి ఏమీ కాలేదు.

మరోవైపు మద్యం మత్తులో ఉన్న సురేష్ ఆ కొండచిలువను తన భుజంపై వేసుకున్నాడు. దానితో ఆడుకోవడం ప్రారంభించాడు. దీంతో ఈ వింతను చూసేందుకు జనం పెద్ద సంఖ్యలో అక్కడ గుమిగూడారు. ఆ తర్వాత సురేష్ ఒక పెద్ద డబ్బాలో ఆ కొండచిలువను బంధించాడు. దానిని తీసుకెళ్లి ఒక కాలువలో వదిలిపెట్టాడు.

అయితే తన కోపాన్ని ప్రదర్శించిన ఆ కొండచిలువ సుమారు మూడు అడుగుల ఎత్తు వరకు తలను పైకి లేపింది. కొంతసేపటి తర్వాత పాకుతూ అక్కడి నుంచి వెళ్లిపోయింది. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఆ కొండచిలువతో సురేష్ విన్యాసాలకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



## మహబూబ్‌నగర్



## అన్నింటికీ సమాధానం ఇస్తానన్న అమిత్ షా.. భయం లేదన్న రాహుల్ గాంధీ


ఢిల్లీ: పార్లమెంటులో నెలకొన్న ప్రతిష్టంభనపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా బుధవారం స్పందించారు. పార్లమెంటుకు వస్తాను. ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానం ఇస్తాను అని అన్నారు. ప్రతిపక్షాల చర్చ కోసం 24 గంటల సమయం కేటాయిస్తాని తెలిపారు. నీట్ విద్యార్థుల నిరసన అణచివేత, రామ మందిర విరాళాల దుర్వినియోగంపై చర్చించేందుకు అధికారికంగా లేఖ రాయాలని అమిత్ షా సూచించారు. దీనిపై సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు.

అమిత్ షా రాజీనామా చేయాలి

అమిత్ షా ప్రతిపాదనపై రాహుల్ గాంధీ (=ుష్టబశ్రీ +ుఅస్త్రఱ) స్పందిస్తూ ఆయనతో చర్చించడానికి మాకేం భయం లేదని అన్నారు. ఆయన చెప్పే ఉపన్యాసాలు వినడానికి ప్రతిపక్షానికి ఆసక్తి లేదని, విద్యార్థుల నిరసన అణచివేతపై సమాధానం చెప్పాలని తెలిపారు. విద్యార్థులపై కాల్పులు ఎవరు జరిపారు. మేకులు ఉన్న లాఠీలతో ఎవరు కొట్టించారు అని రాహుల్ ప్రశ్నించారు. ఈ సంఘటనపై కేంద్ర హోం మంత్రి ఆదేశాలు ఉంటే వెంటనే అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వీటిపై సమాధానాలు చెప్పేందుకు 20 రోజులుగా అమిత్ షా కనిపించకుండా పోయారని, సమాధానం చెప్పే ధైర్యం లేక సభకు రావడం లేదని అన్నారు. విద్యార్థులపై లాఠీచార్జితో పాటు రామ మందిర విరాళాల దుర్వినియోగంపై కూడా ప్రశ్నిస్తామని ఏ విషయంలోనూ వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## రైతులకు నీళ్లు ఇవ్వకుండా వరుణ యాగాలు చేస్తా.. క్షుద్ర పూజలు చేస్తా అంటే ఎలా..?: జగదీష్ రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 16:( వార్తా వేదిక సూర్య )**



నీళ్ల విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ద్రోహం, మోసం చేస్తుంది. రెండు నెలలుగా గోదావరి పై బిఆర్ఎస్ పోరాటం చేస్తుంటే ... రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జీ జగదీష్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరలించుకుని పోతుంటే , రేవంత్ రెడ్డి మౌనంగా ఉంటున్నాడు. కేసీఆర్ హయాంలో ఆనాడు శ్రీశైలం ఎగువన 10 నుంచి 12 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాడు. ఈ ప్రభుత్వంలో ఒక్క ఎకరాకు నీళ్లు ఇచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు.

ఎగువ నుంచి కృష్ణాకు బ్రహ్మాండంగా నీళ్లు వస్తుంటే, ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంటుంది. పాలమూరు బిడ్డనని చెప్పుకునే రేవంత్ రెడ్డి కన్న తల్లికి ద్రోహం చేస్తున్నాడు. నాగార్జున సాగర్‌లో నీళ్లున్న రైతులకు నీళ్లు ఇవ్వమని జిల్లా మంత్రి మాట్లాడుతుండు..! ఇప్పటికే పాలమూరుకుమొదటి పంట పండించుకునే అవకాశం ఉంది. ఈ ప్రభుత్వ దుర్మార్గానికి ఇంతవరకు ఒక్క ఎకరానికి నీళ్లు ఇచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. నాగార్జున సాగర్ కు చుక్క నీరు రాకుండా, పోతిరెడ్డిపాడుకు నీళ్లు తరలిస్తున్నారు. 25 వేల క్యూసెక్కుల నీళ్లు పోతిరెడ్డిపాడు నుంచి తరలిస్తుంటే.. నాగార్జున సాగర్ చుక్క నీరు వచ్చే పరిస్థితి లేదు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు నీళ్లు ఇవ్వకుండా పెద్ద కుట్ర చేస్తుంది. రైతులు ఆరుతడి పంటలు వేసుకోండని అంటున్నారు...ఆరుతడి పంటలకైనా నీళ్లే కావాలి కదా..అన్నారు.

**చంద్రబాబు దగ్గర లొంగిపోయి కుక్కలా బ్రతుకుతున్న రేవంత్..**

పోతిరెడ్డిపాడుకు నీళ్లు ఇవ్వొద్దని డిమాండ్ చేసే దమ్ముందా... అని జగదీష్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన 7 ప్రాజెక్టులపై రివ్యూ చెయ్యాలని +=వీదీ ఎజెండాలో పొందుపరిచారు. బీఆర్ఎస్ మాట్లాడిన తరువాత ఎజెండా అంశాలపై లేఖ రాశారు. +=వీదీ సమావేశాన్ని బహిష్కరించాలి , లేదంటే బీఆర్ఎస్ సైనికులు నాగార్జున సాగర్ నిండేంత వరకు పోతిరెడ్డిపాడు నీళ్లు తీసుకొని పోవడానికి వీల్లేదు. ఎవరి ఆదేశాలతో పోతిరెడ్డిపాడు నుంచి నీళ్లు తరలిస్తున్నారు. చంద్రబాబు నాయుడు కోసమే కాళేశ్వరం ప్రాజెక్టును రేవంత్ రెడ్డి ఎండబెట్టాడు. చంద్ర బాబు నాయుడు దగ్గర రేవంత్ రెడ్డి లొంగిపోయి కుక్కలా బ్రతుకుతున్నాడని ఫైర్ అయ్యాడు.

నాగార్జున సాగర్ దగ్గర వరుణ యాగం చెయ్యడం కాదు... దమ్ముంటే పోతిరెడ్డిపాడు గేట్లు బంద్ చెయ్యాలని డిమాండ్ చెయ్యాలని జగదీష్ రెడ్డి అన్నారు. నాగార్జున సాగర్ కు ఇంతవరకు ఒక్క చుక్క నీరు రాలేదు. ఎడమ కాలువ క్రింద రైతులు పరిస్థితి దారుణంగా ఉంది. కేసీఆర్ హయాంలో నాగార్జున సాగర్ ఎడమ కాలువ క్రింద బ్రహ్మాండంగా రైతులకు నీళ్లు ఇచ్చాము. ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల సోయి ఉంటే రెండు పంటలకు నీళ్లు ఇవ్వొచ్చు. మంత్రి శ్రీధర్ బాబుకు చీము రక్తం ఉంటే సిగ్గు తప్పిన మాటలు మాట్లాడకూడదు. చంద్ర బాబు నాయుడు నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ ఎందుకు లాగులు తడుపుకుంటున్నారు. నా ముందు మాట్లాడే దైర్యం తెలంగాణ ప్రభుత్వానికి లేదనే GRMB ఎజెండా పొందుపరిచాడు.

ఉత్తమ్ కుమార్ రెడ్డి బుర్ర మోకాళ్లో ఉంది.. తెలంగాణలో 7 ప్రాజెక్ట్ లకు =ాజ అనుమతులు పొందినట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలియదా...అని జగదీష్ రెడ్డి ప్రశ్నించారు. ఆరుతడి పంటలకు అర్థం తెలియని ఎదవలు ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్నారు..ఇది మన దురదృష్టం. అడ్డగోలుగా భూ దందాలతో ముఖ్యమంత్రి , మంత్రులు బిజిగా ఉంటే.... అధికారులు రైతులకు దగ్గరకు వెళ్తున్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ హక్కుల కోసం పోరాడుతూనే ఉంటాం. ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి సమస్య ఉంటే.... పోతిరెడ్డిపాడుకు నీళ్లు ఎలా పోతున్నాయని ప్రశ్నించారు

రైతులకు నీళ్లు ఇవ్వకుండా వరుణ యాగాలు చేస్తా.. క్షుద్ర పూజలు చేస్తా అంటే ఎలా...! అన్నారు జగదీష్ రెడ్డి. ఈ మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్, నల్లమోతు భాస్కర్ రావు, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్, బిఆర్ఎస్ నేతలు వంటెద్దు నరసింహారెడ్డి, కడారి అంజయ్య పాల్గొన్నారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


# నేరాల నియంత్రణ, భద్రతే లక్ష్యంగా అవగాహన

- నాంచారిపేటలో ఎస్ఐ కుమారస్వామి యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం
- సీసీ కెమెరాలు, సైబర్ నేరాలు, డ్రగ్స్, రోడ్డు భద్రతపై గ్రామస్తులకు దిశానిర్దేశం
- పాల్గొన్న సర్పంచ్ మల్లేష్ యాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు

**మోటకొండూరు, ఆగష్టు 16(వార్త వేదిక సూర్య):–** పెరుగుతున్న నేరాలను అరికట్టడం, ప్రజల భద్రతే లక్ష్యంగా మోటకొండూరు మండలం నాంచారిపేట గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ కుమారస్వామి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో రోడ్డు భద్రత, సీసీ కెమెరాల ఆవశ్యకత, డ్రగ్స్ మహమ్మారి నిర్మూలన, సైబర్ నేరాలపై గ్రామస్తులకు, యువతకు అవగాహన కల్పించారు.

### అప్రమత్తతే శ్రీరామరక్ష

- ఎస్ఐ కుమారస్వామి యాదవ్

ఈ సందర్భంగా ఎస్ఐ కుమారస్వామి యాదవ్ మాట్లాడుతూ.. యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వ్యసనాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ప్రస్తుత రోజుల్లో ఆన్‌లైన్ మోసాలు (సైబర్ నేరాలు) విపరీతంగా పెరుగుతున్నాయని, గుర్తు తెలియని వ్యక్తులకు ఓటీపీలు, బ్యాంకు వివరాలు చెప్పవద్దని, వాట్సాప్/మెసేజ్‌లలో వచ్చే అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. అలాగే, గ్రామంలో అవాంఛనీయ ఘటనలు, దొంగతనాలు జరగకుండా నివారించడంలో సీసీ కెమెరాలు అత్యంత కీలకమని, వీధులు, ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు



చేసుకునేందుకు గ్రామస్తులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెల్లి మల్లేష్ యాదవ్, ఉప సర్పంచ్ గంధమల్ల రేణుక, వార్డు సభ్యురాలు కప్పే సబిత, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కంది వెంకట్ రాం రెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కల్లూరి సత్యనారాయణ, స్థానిక యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి

## ప్రభుత్వం నగదు బదిలీ పథకాన్ని వెంటనే ప్రవేశపెట్టాలి




**భువనగిరి రూరల్ ఆగస్టు 16 (వార్త వేదిక సూర్య):** గొర్రెలు మేకల పెంపకందారులకు ప్రభుత్వం వెంటనే నగదు బదిలీ పథకాన్ని ప్రవేశపెట్టి, సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేయాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల నరసింహ డిమాండ్ చేశారు. భువనగిరి మండలం అనాజిపురం, నాగిరెడ్డిపల్లి, వీరవెల్లి, రాయగిరి గ్రామాల్లో గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించి, సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆగస్టు 22, 23, 24 తేదీల్లో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా చెంగిచెర్లలో నిర్వహించనున్న 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం పిలుపునిచ్చారు . ఈ సందర్భంగాదయ్యాల నరసింహ మాట్లాడుతూ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఏర్పడి 30 సంవత్సరాలు పూర్తయ్యాయని తెలిపారు. 1995లో సంఘం ఏర్పడినప్పటి నుంచి పెంపకందారుల హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. ముఖ్యంగా తుమ్మ చెట్లపై గొర్రెల కాపరులకు హక్కు కల్పించే 1016 జీవో, మేత కోసం ప్రభుత్వ భూములు కేటాయించే 559 జీవో సాధించడంలో సంఘం కీలక పాత్ర పోషించిందన్నారు. గొర్రెలకు ఉచితంగా మందులు అందించేందుకు కూడా సంఘం కృషి చేసిందని తెలిపారు. నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ పథకంలో గొల్ల, కురుమ యువతకు గొర్రెల ఫామ్ షెడ్ల నిర్మాణంతో పాటు గొర్రెల కొనుగోలుకు ప్రత్యేక రాయితీలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. పెంపకందారుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు దేవునూరి బాలయ్య, కార్యదర్శి పాక జహంగీర్, జిల్లా సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ, గంగనబోయిన పాండు, కడారి కృష్ణ, దయ్యాల మహేష్, తెలజూరి రాములు యాదవ్, రేగు మహేష్, తోటకూర అశోక్, జెట్టా శ్రీనివాస్, మోటే ఉప్పలయ్య, రేగు శ్రీశైలం, కడారి పోషాలు, మన్నెబోయిన రాజలింగం, కొత్త శ్రీశైలం, చిన్న మల్లయ్య, మల్లెబోయిన బాలరాజు, బాత్కా అశోక్, శ్రీరామ్ శరత్, ముద్ద మారయ్య, కొత్త మల్లేష్, గుండెబోయిన శ్రీశైలం, ఐలయ్య, వెంకటేష్, అలివేలు, పద్మ, లక్ష్మి తదితర గొర్రెల కాపరులు పాల్గొన్నారు.

## ఘనంగా గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపిన నాంచారిపేట బీఆర్ఎస్ నాయకులు

పాల్గొన్న సర్పంచ్ మల్లేష్, గ్రామ అధ్యక్షుడు వెంకట్ రాంరెడ్డి, మాజీ ఎంపీపీ ఇందిర



**మోటకొండూరు/వార్త వేదిక సూర్య :–** బీఆర్ఎస్ నాయకురాలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో మోటకొండూరు మండలం నాంచారిపేట గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో నాంచారిపేట గ్రామ సర్పంచ్ బెల్లి మల్లేష్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మరియు కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కంది వెంకట్ రాంరెడ్డి, మాజీ ఎంపీపీ పైళ్ల ఇందిరా సత్యనారాయణ రెడ్డి పాల్గొని సునీతా మహేందర్ రెడ్డికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పైళ్ల దయాకర్ రెడ్డి, బచ్చే పర్వతాలు, గణగణ నాగరాజు, పోతగాని సత్యనారాయణ, పైళ్ల నర్సిరెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, గంధమల్ల కరుణాకర్, గంధమల్ల యాదయ్య, తదితర పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత ప్రధాని వెంటనే రాజీనామా చేయాలి

- డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎం.డి. మాజాహర్



**భువనగిరి టౌన్ ఆగస్టు 16,(వార్త వేదిక సూర్య): :** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యవహరించిన తీరు జాతీయ పతాకాన్ని, జాతిపిత మహాత్మా గాంధీని అవమానపరిచే విధంగా ఉందని డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎం.డి. మాజాహర్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ, జాతీయ పతాకం పట్ల అవమానకరంగా వ్యవహరించినందుకు ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ జెండా రంగుల గురించి కూడా తెలియని వ్యక్తి ప్రధానమంత్రిగా కొనసాగడం దురదృష్టకరమని విమర్శిస్తూ, మోదీ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని అన్నారు. దేశంలో యువత కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తోందని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ అరాచక పాలన రోజురోజుకు పెరుగుతోందని మాజాహర్ ఆరోపించారు. నీట్ ఉద్యమం సందర్భంగా విద్యార్థులపై కేసులు నమోదు చేసి, లాఠీచార్జీలు చేయించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అనేక మంది నాయకులు, కార్యకర్తలు ప్రాణత్యాగాలు చేశారని ఆయన గుర్తుచేశారు. అయితే బీజేపీకి చెందిన ఒక్క నాయకుడు కూడా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనలేదని ఆరోపించారు. రాబోయే రోజుల్లో బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని మాజాహర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కంకణబద్ధులై పోరాడుతారని ఆయన స్పష్టం చేశారు.

## గాదె లక్ష్మమ్మ మృతికి బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి నివాళి



**భువనగిరి//బీబీనగర్ టౌన్ ఆగస్టు 16 వార్త వేదిక సూర్య:** బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి హిందూస్తాన్ వేర్ కంపెనీ కార్మిక శాఖ మాజీ అధ్యక్షుడు గాదె నరేందర్ రెడ్డి మాతృమూర్తి గాదె లక్ష్మమ్మ నిన్న పరమపదించారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఆదివారం లక్ష్మీదేవిగూడెం గ్రామానికి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా గాదె లక్ష్మమ్మ భౌతిక దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాదె నరేందర్ రెడ్డి ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, గాదె లక్ష్మమ్మ గారి మృతి తీవ్రంగా కలచివేసిందని అన్నారు. కుటుంబానికి ఆమె అందించిన సేవలు, ఆప్యాయతలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. లక్ష్మమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. హిందుస్థాన్ కంపెనీ కార్మిక నాయకులు కార్మికులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పనకబండలో ఘనంగా బోనాల వేడుకలు



**మోత్కూరు, ఆగస్టు 16 ( వార్త వేదిక సూర్య);** మండలంలోని పనకబండ గ్రామంలో ఆదివారం బోనాల జాతర ఘనంగా ప్రారంభమైంది. ఉదయం కులమతాలకు అతీతంగా మహిళలు భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. సాయంత్రం వేళ ఆయా కులదేవతలకు ప్రజలు తమ మొక్కులు చెల్లించుకుంటూ బోనాలు సమర్పించారు. ప్రతి ఏడాది సంప్రదాయబద్ధంగా కుటుంబ సభ్యులందరూ కలిసి ఈ జాతరను నిర్వహిస్తున్నామని స్థానికులు తెలిపారు. ముత్యాలమ్మతో పాటు కులదేవతలను భక్తిశ్రద్ధలతో కొలుస్తూ ఆనవాయితీని కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక.సర్పంచ్ లోతుకుంట రేణుక అనిల్, ఉప సర్పంచ్ రాథారపు మల్లేశంతోపాటు వార్డు సభ్యులు పైళ్ల మహాలక్ష్మి ఓర్సు సుజాత, బొట్టుగా ధనంజయ, బత్తిని మల్లేష్ మాజీ ప్రజాప్రతిథులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ప్రాజెక్టుల సాధనకు సీపీఎం చలో హైదరాబాద్

- ఆగస్టు 29, 30న భువనగిరి నుంచి హైదరాబాద్‌కు పాదయాత్ర
- 31న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి యం.డి. జహంగీర్

**భువనగిరి/ నారాయణపురం ఆగస్టు 16, వార్త వేదిక సూర్య :** శివన్నగూడెం ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి.డిండి ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతల ద్వారా నీటిని అందించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు యం.డి. జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని మంజూరు చేసి నారాయణపురం, చౌటుప్పల్ మండలాల రైతాంగానికి సాగునీరు అందించాలని కోరారు. సీపీఎం నారాయణపురం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శివన్నగూడెం ప్రాజెక్టు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జహంగీర్ పాల్గొని మాట్లాడారు. మునుగోడు ప్రాంతానికి సాగు, తాగునీరు అందించేందుకు 2015లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ శివన్నగూడెం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని తెలిపారు. అయితే 11 సంవత్సరాలు గడిచినా ప్రాజెక్టు పూర్తికాకపోవడం, పనులు నత్తనడకన సాగుతుండటం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి సహజ నీటి ఆధారం లేని ఈ ప్రాంతానికి శివన్నగూడెం ప్రాజెక్టు ఎంతో కీలకమని జహంగీర్ పేర్కొన్నారు. ప్రాజెక్టు నుంచి రాచకొండ ప్రాంతానికి లిఫ్ట్ ద్వారా నీటిని తరలించడం ద్వారా నారాయణపురం, చౌటుప్పల్ మండలాల్లోని గ్రామాలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ఇకపై కాలయాపన చేయకుండా ప్రాజెక్టు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు వెంటనే విడుదల చేసి, పనులకు స్పష్టమైన గడువు ప్రకటించాలని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, కాలువలను, నల్లగొండ జిల్లాలోని శివన్నగూడెం ప్రాజెక్టును తక్షణమే పూర్తి చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో ఆగస్టు 29, 30 తేదీల్లో భువనగిరి అంబేద్కర్ విగ్రహం నుంచి హైదరాబాద్ ఇందిరాపార్క్ వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు జహంగీర్ తెలిపారు. ఆగస్టు 31న ఇందిరాపార్క్ వద్ద వేలాది మందితో మహాధర్నా చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ మహాధర్నాలో రైతులు, వ్యవసాయ



కూలీలు, వృత్తిదారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గుంటోజు శ్రీనివాసచారి, బూరుగు కృష్ణారెడ్డి, జల్లెల పెంటయ్య, జిల్లా కమిటీ సభ్యుడు యం.డి. పాషా, మండల నాయకులు రాచకొండ కృష్ణ, కొమ్ము మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ శిక్షణలో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గం అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్

**భువనగిరి టౌన్ ఆగస్టు 16: వార్త వేదిక సూర్య**

హైదరాబాద్ గాంధీభవన్‌లో ఆదివారం నిర్వహించిన ఎస్ ఐ ఆర్ శిక్షణ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, ఏఐసీసీ కార్యదర్శి మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, గంప వేణుగోపాల్‌తో పాటు ఎస్ ఐ ఆర్ పార్లమెంట్ ఇన్‌చార్జ్‌లు, అసెంబ్లీ ఇన్‌చార్జ్‌లు, కోఆర్డినేటర్లు, అబ్జర్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన ఎస్ ఐ ఆర్ నివేదికను మీనాక్షి నటరాజన్‌కు పోత్నక్ ప్రమోద్ కుమార్ అందజేశారు. మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ సంస్థల సమస్యలతో పాటు ఎన్నికల కమిషన్ వ్యవహారాలపై కూడా కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. బూత్ స్థాయిలో కొత్త ఓటర్లను నమోదు చేయడంతో పాటు ఇప్పటికే ఉన్న ఓటర్లలో ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా ప్రత్యేక దృష్టి సారించాలని పార్లమెంట్ ఇన్‌చార్జ్‌లు, అసెంబ్లీ కోఆర్డినేటర్లు, అబ్జర్వర్లకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ప్రజాస్వామ్యవాదుల ఓట్లు ఎలాంటి కారణంతోనూ తొలగిపోకుండా ఎస్ ఐ ఆర్ ప్రక్రియను రెండు దశల్లో క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ వ్యక్తం చేసిన అభ్యంతరాలను ప్రస్తావిస్తూ, తెలంగాణలో కూడా ఓటర్ల జాబితాపై అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

2029లో దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంతో పాటు రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని మీనాక్షి నటరాజన్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలనను 2029లో మరోసారి అధికారంలోకి తీసుకురావడానికి ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.

ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నందున ఈ కాలాన్ని సద్వినియోగం చేసుకుని బూత్ స్థాయి నుంచి పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ఒక్క అర్హుడైన ఓటు కూడా తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు.



వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 89 ‖ సోమవారం ‖ ఆగస్టు, 17, 2026



# యాదాద్రి భువనగిరి

# పెండింగ్ ప్రాజెక్టులు, బునాది గాని కాల్వకు నిధులను విడుదల చేయాలి

**సి.పి.ఎం డిమాండ్.**

**మోత్కూరు, ఆగస్టు 16 ( వార్త వేదిక సూర్య);** పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి మోత్కూరు ప్రాంతానికి సాగునీ రందించే బునాదిగాని కాల్వ కు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29,30, ,31తేదీలలో సిపిఎం జిల్లా కమిటీ పక్షాన నిర్వహించే పాదయాత్రలో ప్రజలంతా కదిలి జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఎం మోత్కూరు మండల కమిటీ సమావేశం ఆ పార్టీ మండల కమిటీ సభ్యులుదడిపల్లి ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బాలరాజు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా బునాదిగాని కాల్వకు సరైన నిధులు కేటాయింపులు లేక ఆయకట్ట ప్రాంత రైతులు సేవా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాల్వను వెడల్పు చేయాలని రైతులు ఆందోళన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని,

ఈ బడ్జెట్ సమావేశాల్లోనే నిధులు విడుదల చేసి కాల్వ పనులు పూర్తి చేసి సాగునీరు అందించాలని, డిమాండ్ చేశారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని, కాళేశ్వరం ప్రాజెక్టుకు నిర్వాసితులకు చెల్లించాల్సిన 420 కోట్ల రూపాయలు సత్వరమే విడుదల చేసి ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని కోరారు. నవాబుపేట రిజర్వాయర్ ద్వారా గుండాల ప్రాంతానికి సాగునీరు అందించే పథకాన్ని కాల్వలు తవ్వి వదిలేశారని ,నీటి విడుదలకు నోచుకోక రైతాంగం వలసలు పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ఆసిఫ్ నగర్, ధర్మారెడ్డి పల్లి, పిల్లాయిపల్లికాల్వ పనులు నిధుల లేమితో నత్తనడక నడుస్తున్నాయని,

నారాయణపురం, చౌటుప్పల్ ప్రాంతానికి సాగును అందించే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా శివన్న గూడెం నుంచి రాచకొండ వరకు గ్రావిటీ ద్వారా నీరందించే రాచకొండ ఎత్తిపోతల పథకాన్ని డిపిఆర్ ప్రకటించి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 29 నుండి జిల్లా కేంద్రమైన భువనగిరి నుంచి పాదయాత్ర ప్రారంభిస్తున్నామని, ఈ పాదయాత్ర 29, 30 , 31 మూడు రోజులు కొనసాగించి హైదరాబాద్ లోని ఆగస్టు 31న ఇందిరా పార్క్ వద్ద మహ ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని ఆయకట్ట రైతులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరు మల్లేశం, సిపిఎం జిల్లా కమిటీ బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, ముత్తమ్మ,పానుగుల్ల రమేష్, మామిడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ టౌన్ అధ్యక్షునిగా ఊదరి రాకేష్ ఎన్నిక





**చౌటుప్పల్ ,ఆగస్టు 16 ( వార్త వేదిక సూర్య):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఆధ్వర్యంలో గ్రామ కమిటీల నిర్మాణం జరుగుతుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం కూడా గత 30 సంవత్సరాలుగా నిరంతరం ఉద్యమం చేసి చివరకు తమ లక్ష్యాన్ని సాధించామని ఎమ్మార్పీఎస్ నాయకులు బోయ లింగస్వామి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు లింగరెడ్డిగూడెంలో ఎమ్మార్పీఎస్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలోనూతన అధ్యక్షుడిగా ఊదరి రాకేష్,ఉపాధ్యక్షుడిగా ఆరుట్ల చందు, ప్రధాన కార్యదర్శిగా ఊదరి రాకేష్,

కార్యదర్శిగా పుర్రు వంశీ,సాంస్కృతిక కార్యదర్శిగా బోదుల సాయి కుమార్ లను ఎన్నుకోవడం జరిగింది. చౌటుప్పల్ టౌన్ అధ్యక్షునిగా ఊదరి రాకేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షుడు ఆరుట్ల లింగస్వామి,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోదుల లింగస్వామి, బోదుల స్వామి, బోదుల గణేష్, ఆరుట్ల చందు, తదితరులు పాల్గొన్నారు..

# కేజీబీవి ఉద్యోగికి దక్కిన ఉత్తమ ప్రశంస పత్రం అందజేత

**మోత్కూరు, ఆగస్టు 16( వార్త వేదిక సూర్య):** స్థానిక కస్తూర్బా బాలికల విద్యాలయంలో సుమారు 15 ఏళ్ల నుంచి అటెండర్ గా పనిచేస్తున్న లక్ష్మి తన విధులను రెగ్యులర్ గా నిర్వహిస్తున్నారు. విధులలో రెగ్యులర్ గా నిర్వహించడం లక్ష్మి పనితీరును డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్ గుర్తించి 80 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రశంస పత్రాన్ని కేజీబీవీ యాజమాన్యానికి ప్రశంస పత్రాన్ని పంపించారు. ఈ ప్రశంస పత్రాన్ని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ యాదమ్మ లక్ష్మికి ఆదివారం అందజేశారు. తన విధుల పట్ల ఉన్నతాధికారులకు తెలియజేసి,నాకు ప్రశంస పత్రాన్ని అందించిన ఎస్.ఓ యాదమ్మ, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలాస్ ఉపాధ్యాయుని బృందానికి లక్ష్మీ కృతజ్ఞతలు తెలిపారు.





# నేడు నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**మోత్కూరు, ఆగస్టు 16 ( వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నోడల్ అధికారిగా ఎంపీడీవో ఆధ్వర్యంలో ఈనెల 17న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో బాలాజీ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి 1 గంటకు నిర్వహించే ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని, ప్రజలు తమ దరఖాస్తులను రాతపూర్వకంగా ఇచ్చి, రసీదును పొందవచ్చని పేర్కొన్నారు. ఇక నుంచి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

# వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



**మోత్కూరు, ఆగస్టు 16 ( వార్త వేదిక సూర్య):** వినియోదారుల హక్కుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినియోదారుల సంఘాల సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షులు పోచం సోమయ్య కోరారు. ఆదివారం మోత్కూరు మండల వినియోగదారుల సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలం అధ్యక్షులుగా మహమ్మద్ రఫీ ఉపాధ్యక్షులుగా పసల ప్రతాప్ ప్రధాన కార్యదర్శిగా నిలిగొండ సైదులు కార్యదర్శులుగా పసునూరి సురేష్ జంగ నాగయ్య కోశాధికారిగా పెండెం నరహరి కార్యవర్గ సభ్యులుగా కురిమేటి యాదయ్య, బిరుదు శ్రీను జి మురళి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సోమయ్య ప్రకటించారు. అనంతరం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మహ్మద్ రఫీ మాట్లాడుతూ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. వినియోగదారులకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే తమ సంఘం దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

# మద్యం సేవించి వాహనాలు నడపవద్దు : ఎస్సై శ్రీకాంత్ రెడ్డి




**వలిగొండ; ఆగస్టు 16 ( వార్తా వేదిక సూర్య ) :** మద్యం సేవించి వాహనాలు నడపరాదని వలిగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పలు వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో డ్రంకన్ కండిషన్ తనిఖీ చేసి ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసి, రెండు మోటార్ సైకిల్ లని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం తాగి ఎవరైనా వాహనాలు నడిపి తద్వారా పోలీసులకు పట్టుబడితే పదివేల రూపాయలు జరినామా లేదా జైలు శిక్ష విధిస్తార ని తెలిపారు. ప్రజలందరూ చట్టానికి లోబడి నడుచుకుంటూ ఎవరు కూడా మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు.

# చౌటుప్పల్ డివిజన్ పెయింటింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గంగాపురం రమేష్

**చౌటుప్పల్ ,ఆగస్టు 16 ( వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ డివిజన్ పెయింటింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా వలిగొండ మండలం సంగం గ్రామానికి చెందిన గంగాపురం రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెయింటింగ్ వృత్తిలో ఉన్న కార్మికుల సంక్షేమం, ఐక్యత, వృత్తి నైపుణ్యాభివృద్ధి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎండీ సలీం ఖాన్, ముత్యాల సతీష్, ప్రధాన కార్యదర్శిగా మందూరి మహేష్, సహాయ కార్యదర్శిగా పిల్ల సాగర్, కోశాధికారిగా అంకూరి బాబు శంకర్, ఉప కోశాధికారిగా ఆరుట్ల గణేష్ ఎన్నికయ్యారు. ప్రచార కార్యదర్శులుగా ఏచూరి అనిల్, ఎస్కే జావిద్లను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా మల్లేష్, అంజి, కృష్ణ, వి. మల్లేష్, గౌరవ అధ్యక్షులుగా బండమీది ఎల్లయ్య, పిల్ల మల్లేష్, ఎర్ర శంకరయ్య, గౌరవ సలహాదారులుగా ఊదరి నరసింహ, మందూరి గాలయ్యలను ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గంగాపురం రమేష్ మాట్లాడుతూ పెయింటర్లను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పెయింటింగ్ కార్మికులకు వృత్తిపరమైన శిక్షణ, భద్రతా ప్రమాణాలపై అవగాహన, సంక్షేమ కార్యక్రమాలు, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. పెయింటర్ల ఐక్యతను బలోపేతం చేస్తూ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

# ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చెట్లను తొలగింపు

**మోత్కూరు, ఆగస్టు 16( వార్త వేదిక సూర్య):** అడ్డగూడూరు మండలంలోని కంచనపల్లి గ్రామ స్టేజి నుండి మోత్కూరు మండలం సదర్శాపురం గ్రామానికి లోపలికి వెళ్ళే ప్రధాన రహదారికి ఇరువైపులా ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ఉన్న తుమ్మ, సర్కార్ చెట్లను స్థానిక సర్పంచ్ మునుకుంట్ల నీలకంఠం తన సొంత నిధులు వెంచించి ఆదివారం జెసిబి సహాయంతో తొలగించారు. త్వరలో సదర్శాపురం గ్రామంలో నిర్వహించే బోనాల పండుగకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ నీలకంఠం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం తాను ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తీగల వినోద్ వార్డు సభ్యులు సతీష్,తదితరులు పాల్గొన్నారు.



# కరాటే బెల్టుల ప్రధానోత్సవం



**మోత్కూరు, ఆగస్టు 16 ( వార్త వేదిక సూర్య ):** కరాటే నేర్చుకోవడం వలన మంచి క్రమశిక్షణ దేహదారుఢ్యం కలుగుతుందని కరాటే గ్రాండ్ మాస్టర్ పి.బాలరాజు అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టాండర్డ్ షిటురియో ఇంటర్నేషనల్ కరాటే దూ ఆధ్వర్యంలో గ్రేడింగ్ పోటీలను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్ శిక్షణలో తల్లిదండ్రులు కరాటే శిక్షణ నేర్పించుకోవాలని కోరారు అనంతరం బెల్టులు సాధించిన విద్యార్థులకు బెల్టులు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ క్రీడల్లో బెల్టులు సాధించిన విద్యార్థులు ఎల్ .శ్రీ సాన్వి,పి.లేక్షశ్రీ లు బ్లాక్ బెల్ట్ సాధించగా ఏ .ప్రేమ్ కుమార్ ఏ.అంజిత్ కుమార్ ,ఏ .సిరివెన్నెల బ్రౌన్ బెల్ట్ సాధించారు పి. ఆద్విక్ పి. ఆరుష్ బ్లూ బెల్ట్ సాధించారు .కే. శివ గణేష్ జి.లోహిత్ గ్రీన్ బెల్ట్ సాధించారు. వై. హర్షిత్ కుమార్, వై. దేవాన్షిత ఆర్ .యశ్వంత్ ఆర్. చరణ్ ఏ. సాన్విక ఏ. హరి సాయి, ఎస్. నిత్య ఎస్. సాయి గణేష్ ఆరెంజ్ బెల్టులు సాధించారు ఎం .లితీక్ష ఏం. లికేష్ వి. జగదీష్, పి మాన్విత్ రెడ్డి టి. సాయి నందన్ డి .చరణ్ .డి హాన్విక్ జి .నేస్తం పి. లౌక్య శ్రీ ఎండి అయాన్ ,ఎండి. అర్ఫాజీ .ఉదయశ్రీ బి.రుచిత ఎల్లో బెల్ట్ లు సాధించినట్లు కరాటే మాస్టర్ అన్నెపు వెంకట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, బీసీ సంఘం జిల్లా నాయకులు పోచం సోమయ్య కరాటే శిక్షకులు కనుకు రాజు, పోచం మచ్చేందర్, పుల్కరపు నిఖిల్, ఊర మత్స్యగిరి, చెంద వీణ మహేశ్వరం అద్వైత తదితరులు పాల్గొన్నారు.









Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**